ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

WEDNUSDAY 26TH AUGST 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 161 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 26 ఆగస్టు 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :161 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నగరంలో నకిలీ వైద్యుల దందా

**11మందిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్**

హైదరాబాద్,ఆగస్టు 25 హైదరాబాద్ నగరంలో నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల పేరుతో సృష్టించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకుని, వీరు నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకంగా క్లినిక్‌లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎటువంటి అర్హత లేకపోయినా రోగులకు అల్లోపతి వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

# కొండా సురేఖ, చిన్నారెడ్డిల ఔట్ ?

- ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం
- నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు
- పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి
- కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ
- పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి
- కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు
- మీడియా సమావేశంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి




హైదరాబాద్,ఆగస్ట్25: కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిఓణు ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం

మిగతా 2వ పేజిలో..



## క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

- నిర్మాణానికి వడివడిగా అడుగులు
- 15 నియోజకవర్గాల్లో టెండర్ పక్రియ పూర్తి
- 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీడ్రా
- మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం
- సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్ట్25: హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని

మిగతా 2వ పేజిలో..



## వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పంచి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,ఆగస్టు 25: రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని

మిగతా 2వ పేజిలో..

## త్వరత్వరగా మూసీ భూసేకరణ



- న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ
- అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు 25 మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజిలో..

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

- మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి
- నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్25:అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల

మిగతా 2వ పేజిలో..

## శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

- సూచనలు, సలహాల్లో కమిటీలదే కీలక భూమిక
- పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలి
- శాససమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం, ప్రసాద్‌ల సూచన

హైదరాబాద్,ఆగస్ట్25: శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి

మిగతా 2వ పేజిలో..

## విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం

హైదరాబాద్,ఆగస్టు 25: 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూటు

మిగతా 2వ పేజిలో..

## భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

- గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం
- కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?




న్యూఢిల్లీ,ఆగస్టు 25 కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్య తలు అప్పగించాల్సన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నేను చేయాలనుకున్నంత కాలం పనిచేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపోతున్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. నేను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాను. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అవార్డులూ అందుకున్నాను అని గడ్కరీ గుర్తుచేసు కున్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. భవిష్యత్‌లో అభివృద్ధి పనుల సంఖ్య మరింత పెరుగుతుందని

మిగతా 2వ పేజిలో..

## అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

- ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ
- ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు
- చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల



వాషింగ్టన్,ఆగస్టు 25 ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకుంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీయ విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్

మిగతా 2వ పేజిలో..



## తెలంగాణ మోడల్‌లో కులగణన

- జనగణనలో కులగణన విధానం సరిగా లేదు
- ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు
- ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ

న్యూఢిల్లీ,ఆగస్టు 25 జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ

మిగతా 2వ పేజిలో..

# అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. ఇక 2025-26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025-26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా

వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్-1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుండా.. అమెరికన్లను నియమించుకోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.

# తెలంగాణ మోడల్‌లో కులగణన

మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందిం చాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖాల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి.

2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

చెప్పారు. మహారాష్ట్రలో ప్రతి ఆదివాసీ గ్రామానికి విద్యుత్ సదుపాయాన్ని కల్పించడమే తన లక్ష్యమన్నారు. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్‌దాస్ ఆఠవాలే వెల్లడించిన సంగతి తెలిసిందే. భాజపా, మిత్రపక్షమైన ఎన్సీపీకి చెందిన కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగతంగానూ భాజపాలో భారీ మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు.. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న నితిన్ గడ్కరీ ఆ విషయంలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ20 పెట్రోల్‌తో తన కుటుంబం లబ్ధి పొందుతోందంటూ పలువురు నెటిజన్లు ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ వీడియోలు, పోస్టులు పెడుతున్నారని బాంబే హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు. మహారాష్ట్రలో ఏ గిరిజన గ్రామమూ విద్యుత్ సౌకర్యానికి దూరంగా ఉండకూడదన్న లక్ష్యాన్నీ గడ్కరీ ప్రస్తావించారు. 'చేసినంత కాలం చేశాను.. ఇప్పుడు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి' అని అన్నారు. గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీలో జరుగుతున్న తరాల మార్పుపై మరోసారి చర్చకు దారితీశాయి. ఇటీవల పార్టీ సంస్థాగత స్థాయిలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కేంద్ర మంత్రి తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

# త్వరత్వరగా మూసీ భూసేకరణ

హైదరాబాద్,ఆగస్టు 25 మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కొండా సురేఖ, చిన్నారెడ్డిల ఔట్ ?

ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.

ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ ప్రక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్ధానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారుల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్దిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్లు ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన .దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి గారు తెలిపారు ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్దిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. 27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర , 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ ( ఎల్ఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్/బి క్వార్టర్స్,పోచారం ( ఎల్ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు.

## శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు అమలు కాక లబ్దిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నదన్నారు. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలన్నారు. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాదించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి. శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవన్నారు. శాసన పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యుల్ తెగల సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశానికి శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ హాజరయ్యారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు.'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

## వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

- గ్రామ సర్పంచ్ పూనెం సంధ్యా రాణి ఉపసర్పంచ్ గోగు పవన్ కళ్యాణ్



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగష్టు 25(అక్షరం న్యూస్ ) గంగారం మండల పరిధిలో ఉన్న దుబ్బగూడెం లో అంగరంగ వైభవంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని గ్రామ సర్పంచ్ పూనెం సంధ్యా రాణి ఉపసర్పంచ్ గోగు పవన్ కళ్యాణ్ అన్నారు గ్రామస్తులతో కలిసి దుబ్బగూడెం (గామ పంచాయతీ లో ప్రధాన రహదారిపై మొక్కలు నాటారు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షణ ధ్యేయంగా పని చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ గామపంచాయతీ కార్యదర్శి మంజుల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శిక్షణ తరగతుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 25 అక్షరం న్యూస్:

2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో నిర్వహించనున్న టైలరింగ్, మగ్గంవర్క్, స్పోకెన్ ఇంగ్లీష్, జూట్ బ్యాగ్స్ తయారీ మొదలగు నైపుణ్యాభివృద్ధి కోర్సుల శిక్షకురాలుగా నేర్పించుటకు ఆసక్తి, అర్హత, అనుభవం గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు, పరిసర గ్రామాల మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.దరఖాస్తుతో పాటు సంబంధిత విభాగంలో అనుభవ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు జతచేసి రామగుండం-3 ఏరియా జీ.ఎం.కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు తేది: 05- సెప్టెంబర్-2026. సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు.ఇతర పూర్తి వివరాలకై ఏరియా పర్సనల్ విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

## వ్యర్థాల వేర్పాటుపై విద్యార్థుల అవగాహన




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్రజలను కలిసి తడి, పొడి చెత్తను ఇంటి వద్దనే వేర్వేరుగా విభజించి పారవేయాలని అవగాహన కల్పించారు.చెత్తను వేరు చేయడం ద్వారా పునర్వినియోగం, పునఃప్రాసెసింగ్ సులభమవుతుందని విద్యార్థులు వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పోస్టర్లు, నినాదాలు, ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలని విద్యార్థులు పిలుపునిచ్చారు. "చెత్తను వేరు చేద్దాం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం" అనే నినాదంతో కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్పర్సన్, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది సహకరించారు. విద్యార్థులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.




# పన్నూర్ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చిందం మహేష్ వినతి

- బస్‌షెల్టర్ల పరిశుభ్రత, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ఐమాక్స్ లైట్ల ఏర్పాటుకు విజ్ఞప్తి

రామగిరి , పెద్దపల్లి జిల్లా ఆగస్టు 25 అక్షరం న్యూస్

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ మంగళవారం ఆర్జీ--3 జీఎం కార్యాలయంలో జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్కు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే పరిష్కరించాలని కోరారు.పన్నూర్ సెంటర్, శ్రీలంక క్వార్టర్స్ వద్ద ఉన్న సింగరేణి బస్‌షెల్టర్లు అపరిశుభ్రంగా మారాయని, చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు వర్షాకాలంలో నీరు నిలిచి దోమల బెడద పెరుగుతోందని సర్పంచ్ తెలిపారు. బస్‌షెల్టర్లను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే వకీల్‌పల్లె, విద్యానగర్ ప్రాంతాల్లోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలో సరైన చాంబర్లు లేకపోవడం తో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోందని పేర్కొన్నారు. అవసరమైన చోట చాంబర్లు ఏర్పాటు చేసి, డ్రైనేజీని పూర్తిస్థాయిలో శుభ్రపరిచి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.పన్నూర్ సెంటర్ నుంచి ఏఎల్‌పీ మైన్ వరకు, అలాగే గ్రామంలోని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక ప్రజలు, సింగరేణి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఆయా ప్రాంతాల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.గ్రామ ప్రజలు, సింగరేణి కార్మికుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ చిందం మహేష్ జీఎం సుంకరి మధుసూదన్‌ను కోరారు.



## సారంపల్లి మల్లారెడ్డి మృతి రైతు ఉద్యమాలకు తీరని లోటు




జ్యోతినగర్, ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సీపీఎం సీనియర్ నాయకులు, అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మృతి సీపీఎం పార్టీకి, రైతు ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం నాయకులు అన్నారు. అనారోగ్యంతో ఈ నెల 24వ తేదీ తెల్లవారుజామున మల్లారెడ్డి మృతి చెందారు.సీపీఎం ఎన్టీపీసీ, రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన మల్లారెడ్డి, రైతు సంఘం నాయకుడిగా, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా వివిధ బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.ప్రజా సమస్యలు, ముఖ్యంగా రైతుల సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం అలుపెరగని పోరాటాలు సాగించారని పేర్కొన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులు, వ్యవసాయ రంగం, రైతుల సమస్యలపై సుదీర్ఘంగా అధ్యయనం చేసిన మల్లారెడ్డి సుమారు 20 పుస్తకాలను రచించారని తెలిపారు. రైతాంగ సమస్యలపై లోతైన అవగాహన కలిగిన గొప్ప మేధావిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.మల్లారెడ్డి మరణం రైతాంగ ఉద్యమానికి, సీపీఎం పార్టీకి పూడ్చలేని లోటని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా, రైతు సమస్యలపై పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం. రామాచారి, ఎన్. బిక్షపతి, గీట్ల లక్ష్మారెడ్డి, డి. రాఘవరెడ్డి, గుండు కనకయ్య, పి. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో ఎన్టీపీసీ ప్రత్యేక వైద్య శిబిరం

- ప్రత్యేక వైద్య నిపుణులతో గ్రామస్థులకు వైద్య సేవలు -- ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: లింగాపూర్ గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామ ప్రజలను పెద్ద సంఖ్యలో సమన్వయం చేసి శిబిరాన్ని విజయవంతం చేయడంలో కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి కీలక పాత్ర పోషించారు.లింగాపూర్ గ్రామంలో ఇప్పటివరకు ఎన్టీపీసీ సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా సాధారణ వైద్య సేవలు అందుతున్నప్పటికీ, ప్రత్యేక వైద్య నిపుణుల బృందం ద్వారా సేవలు అందడం ఇదే తొలిసారి అని గ్రామస్థులు తెలిపారు. గ్రామ ప్రజలకు కంటి సమస్యలు, చెవి--ముక్కు--గొంతు సంబంధిత సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అవసరమని గుర్తించిన కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి ఎన్టీపీసీ మానవ వనరుల విభాగం ఉన్నతాధికారులను సంప్రదించి ప్రత్యేక వైద్య నిపుణులను పంపించాలని కోరారు.ఆమె అభ్యర్థనకు స్పందించిన ఎన్టీపీసీ అధికారులు కంటి వైద్య నిపుణుడితో పాటు చెవి, ముక్కు, గొంతు వైద్యుల బృందాన్ని లింగాపూర్‌కు పంపించారు. వైద్యులు గ్రామస్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. కంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లను కూడా పంపిణీ చేశారు.ప్రత్యేక వైద్య నిపుణులను గ్రామానికి తీసుకురావడంలో చొరవ చూపిన కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి పట్ల గ్రామస్థులు అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలకు స్పందించి ప్రత్యేక వైద్య బృందాన్ని పంపించిన ఎన్టీపీసీ యాజమాన్యానికి లింగాపూర్ ప్రజల తరఫున కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి కృతజ్ఞతలు తెలిపారు.

## నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చు

- 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో వక్తలు




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని వక్తలు పేర్కొన్నారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం అర్జీ-2 ఎంవీటీసీలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేనేజర్ సురేష్‌బాబు హాజరై మాట్లాడుతూ, మనిషి మరణించిన అనంతరం కూడా తన నేత్రాలను దానం చేయడం ద్వారా మరొకరి జీవితంలో వెలుగులు నింపడం గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని కోరారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, 8వ కాలనీ పట్టణ అధ్యక్షుడు అనంత రాములు నేత్రదానం, అవయవదానం, శరీరదానంపై అవగాహన కల్పించారు. యోగ గురువు బాలయ్య మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ జీవించి ఉన్నంతకాలం ఆరోగ్యంగా ఉండడంతో పాటు మరణానంతరం కూడా ఇతరులకు ఉపయోగపడేలా నేత్ర, అవయవ, శరీరదానాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రాజ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు నేత్రదానం చేస్తున్నామని, శరీరదానం కూడా చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ దానాల ప్రాధాన్యతను గుర్తించి నేత్రదానం, అవయవదానం, శరీరదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న సింగరేణి ఉద్యోగుల్లో 20 మంది నేత్ర, అవయవదానానికి ముందుకు వచ్చారు. వారికి దాతల గుర్తింపు కార్డులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఎంవీటీసీ అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేత్రదానం పై అవగాహన పోస్టర్లు ఆవిష్కరించిన గోదావరిఖని ప్రభుత్వ వైద్య అధికారి




జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని రామగుండం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ హిమబిందు సింగ్ అన్నారు. నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం జీజీహెచ్‌లో ఎల్వీ ప్రసాద్ నేత్ర బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని నేత్రదానంపై రూపొందించిన కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హిమబిందు సింగ్ మాట్లాడుతూ.. ప్రజల్లో నేత్రదానంపై అవగాహన పెంచేందుకు జీజీహెచ్ వైద్యాధికారులు, ఎల్వీ ప్రసాద్ నేత్ర బ్యాంకు సాంకేతిక నిపుణులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అకాల మరణం సంభవించిన వారి కళ్లను దానం చేసేలా కుటుంబ సభ్యులకు ఆస్పత్రి వైద్యాధికారులు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. జీజీహెచ్‌లోనే నేత్రపటలాలను సేకరించేలా చర్యలు చేపట్టామని, నెలకు సుమారు 15 జతల నేత్రపటలాలను సేకరిస్తున్నామని వెల్లడించారు.24 గంటలు అందుబాటులో సాంకేతిక నిపుణుడునేత్రపటలాల సేకరణ కోసం ఎల్వీ ప్రసాద్ నేత్ర బ్యాంకు సాంకేతిక నిపుణుడు 24 గంటలూ అందుబాటులో ఉంటారని హిమబిందు సింగ్ తెలిపారు. కుటుంబ సభ్యులు ముందుకు వస్తే మరణించిన వారి నేత్రాలను సేకరించి అవసరమైన వారికి చూపును అందించే అవకాశం ఉంటుందన్నారు. ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరికి చూపు లభించి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు.ప్రజల్లో నేత్రదానంపై అవగాహన పెంచేందుకు ఎల్వీ ప్రసాద్ నేత్ర బ్యాంకు రెండు వారాలపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆమె అభినందించారు. నేత్ర, అవయవ, దేహదానాలపై సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు చేస్తున్న సేవలను ప్రశంసించారు.కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ కృపాభాయి, కంటి వైద్య విభాగం సహాయ ఆచార్యుడు డాక్టర్ చెట్టి గోపికృష్ణ, ఎల్వీ ప్రసాద్ నేత్ర బ్యాంకు సాంకేతిక నిపుణుడు ప్రదీప్ నాయక్, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి.. ప్రాణవాయువు పెంచండి

- ఎంపీఓ మోతె, సర్పంచ్ పల్లె



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 25 అక్షరం న్యూస్:
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రామగిరి ఎంపీఓ మోతె సమ్మిరెడ్డి, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పిలుపునిచ్చారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీలోని రైతు వేదిక వద్ద సామూహిక మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని బాధ్యతగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక, వార్డు సభ్యులు పున్నం మణితేజ, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి కుమార్, సీఏ కలికోట సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు స్వయం ఉపాధి.. 'ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు యంత్ర పథకం'

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ ప్రభుత్వం పేద మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో లిలి'ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు యంత్ర పథకం'లిలిను ప్రారంభించింది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ బీసీ ఆర్థిక సహకార సంస్థ ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.ఈ పథకానికి 18 నుంచి 55 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు అర్హులు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలి.గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలి.అర్హులైన మహిళలు ్త్రశీఎఎం.ఎ్త్రస్త్ర.్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుల సమర్పణకు 2026 సెప్టెంబర్ 15 చివరి తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది.పథకానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం సంబంధిత జిల్లా బీసీ సంక్షేమ అధికారి కార్యాలయం లేదా బీసీ ఆర్థిక సహకార సంస్థను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## నాగేపల్లి జెడ్ పి ఎస్ ఎస్ లో ఘనంగా వనమహోత్సవం



రామగిరి , పెద్దపల్లి జిల్లా ఆగస్టు 25 అక్షరం న్యూస్
రామగిరి మండలం నాగేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొండవేనా దివ్య సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, స్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా పాఠశాల ఆవరణ మరింత పచ్చదనంతో నిండిపోయి, ఆహ్లాదకరమైన వాతావరణంగా మారుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ యాసం సతీష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్, , ఫీల్డ్ అసిస్టెంట్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





### తెలంగాణ ప్లాంట్ కోసం ఇల్లు ఖాళీ చేసిన

# పీకే రామయ్య కాలనీ సమస్యలు పరిష్కరించాలి

- **రోడ్లు, మురుగునీటి సమస్యలపై అధికారులకు ఒకటో డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ వినతి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ పీకే రామయ్య కాలనీ ప్రజలు రోడ్లు, మురుగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం గతంలో అక్కడ నివసిస్తున్న సుమారు 400 కుటుంబాలను మేడిపల్లి శివారులోని పీకే రామయ్య కాలనీకి తరలించారు. ఆ సమయంలో కాలనీని ఎన్టీపీసీ దత్తత తీసుకుని సామాజిక బాధ్యత నిధులతో ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ అది నెరవేరలేదని ఒకటో డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు 18 ఏళ్ల క్రితం నిర్మించిన రహదారులు, మురుగునీటి కాలువలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయని ఆమె తెలిపారు. కాలువలు సరిగా లేకపోవడంతో మురుగునీరు ఇళ్లలోకి చేరుతోందని, వీధులన్నీ మురుగుమయంగా మారి దుర్వాసన వెదజల్లుతున్నాయని పేర్కొన్నారు. దీంతో కాలనీవాసులు, ముఖ్యంగా చిన్నారులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.పీకే రామయ్య కాలనీ అభివృద్ధికి కేటాయించాల్సిన సామాజిక బాధ్యత నిధులను ఇతర డివిజన్లకు మళ్లించడం వల్ల తమ డివిజన్‌కు అన్యాయం జరుగుతోందని మడిపెల్లి విజయ మల్లేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో గురువారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్, ఎన్టీపీసీ సామాజిక బాధ్యత, మానవ వనరుల విభాగం అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు.
పీకే రామయ్య కాలనీలో తక్షణమే నూతన భూగర్భ మురుగునీటి వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రహదారులు నిర్మించాలని ఆమె కోరారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన సామాజిక బాధ్యత నిధులను కేటాయించి ప్రజలను అనారోగ్య సమస్యల నుంచి కాపాడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పీకే రామయ్య కాలనీ ప్రజలందరితో కలిసి ఎన్టీపీసీ పరిపాలనా భవనం ఎదుట ఆందోళనకు దిగుతామని, తమ డివిజన్ సమస్యలు పరిష్కారమయ్యే వరకు అక్కడే కూర్చుంటామని మడిపెల్లి విజయ మల్లేష్ హెచ్చరించారు.



## జానపద కళా రత్న అవార్డ్ అందుకున్న నీలాల శ్రీనివాస్



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 25/ అక్షరం న్యూస్ –:
ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా గ్లోబల్ ఫైనాన్స్ అండ్ యోగ ఎడ్యుకేషనల్ అకాడమీ మరియు తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కళావైభవం ఆధ్వర్యంలో గ్లోబల్ వందే భారత్ కళా రత్న అవార్డు 2026 ను శ్రీరాంపూర్ కు చెందిన సీనియర్ జానపద కళాకారుడు నీలాల శ్రీనివాస్ హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా జానపద కళా రత్న అవార్డును అందుకున్నారు. గత రెండు దశాబ్దాలుగా జానపద రంగంలో విశేష కృషి చేస్తున్న నీలాల శ్రీనివాసులు హైదరాబాదు గ్లోబల్ ఫైనాన్స్ అండ్ యోగ ఎడ్యుకేషన్ అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లెపూల వెంకటరమణ ఆధ్వర్యంలో జానపద రత్న అవార్డు నుంచి ఘనంగా సత్కరించారు. జానపద కళ దినోత్సవం నాడు జానపద కళా రత్న అవార్డు పొందిన నీలాల శ్రీనివాస్ ను సీనియర్ కళాకారులు అభినందించారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదింటి ఆడబిడ్డ కల్లెడ దివ్య వివాహానికి శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ అండగా నిలిచింది. వివాహానికి అవసరమైన ఇంటి సామగ్రిని అందించి, ఆ కుటుంబానికి భరోసా కల్పించింది.రామగుండం విలేజ్‌లో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన దివ్య తండ్రి లేకపోవడంతో తల్లి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఈ పరిస్థితుల్లో దివ్య వివాహం ఖరారైనా, పెళ్లి ఖర్చులు భరించడం కుటుంబానికి భారంగా మారాయి. దీంతో కుటుంబ సభ్యులు సహాయం కోసం శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్‌ను సంప్రదించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న రామగుండం ఐక్య వేదికతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి దివ్య వివాహాన్ని తమ బాధ్యతగా తీసుకున్నాయి. ఈ నెల 26న బుధవారం దివ్య వివాహం జరగనున్న నేపథ్యంలో శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పెళ్లికి అవసరమైన ఇంటి సామగ్రిని అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు కంకటి రవి గౌడ్, గొలివాడ చంద్రకళ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. దివ్య వివాహానికి సహకరించడం తమకు ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. సమాజంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తే ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న మరెన్నో కుటుంబాలకు అండగా నిలవవచ్చన్నారు.పేదింటి ఆడబిడ్డ వివాహానికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు కలిసి చేయూతనివ్వడం పలువురి ప్రశంసలు అందుకుంది. మానవత్వం, సేవాభావం, సామాజిక బాధ్యతకు ఈ కార్యక్రమం చక్కటి నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో బుద్దే సతీష్, జూల విజయ్, భూక్యా రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్రగట్టు అంజన్న స్వామి ఆలయంలో ఘనంగా మహా అన్నప్రసాదం



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 25/అక్షరం న్యూస్ –:
మందమర్రి మండలంలోని కుర్రగట్టు అంజన్న స్వామి దేవాలయంలో ప్రతి నెల చివరి మంగళవారం నిర్వహించే మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ అర్చకులు అశోక్ శర్మ మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాలుగా ప్రతి నెల చివరి మంగళవారం అంజన్న స్వామి దేవాలయంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారంతో నిరంతరంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.శ్రావణమాసం సందర్భంగా మంగళవారం అంజన్న స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో కిటకిటలాడగా, అంజన్న స్వామి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతి నెలా చివరి మంగళవారం నిర్వహిస్తున్న అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కామాఖ్య గుడి సతీష్ భవాని నీ ఘనంగా సన్మానించారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, మళ్లింపుపై కఠిన చర్యలు

- **సివిల్ సప్లైస్, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన సీపీ అంబర్ కిషోర్ ఝూ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా,అక్రమ నిల్వ, మళ్లింపును అరికట్టేందుకు పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులు సమన్వయంతో పనిచేసి కఠిన చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశించారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టే చర్యలపై రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్, సివిల్ సప్లైస్ అధికారులతో సీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేయడం, మళ్లించడం వల్ల వారికి నష్టం కలుగుతుందని సీపీ పేర్కొన్నారు.పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించడం,నిల్వ చేయడం,ఇతర ప్రాంతాలకు తరలించడం, మళ్లించడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులతోపాటు, వారి వెనుక ఉన్న నెట్‌వర్క్‌లపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణాకు సహకరించే వ్యక్తులు, వాహనదారులు, నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అక్రమ రవాణాకు అవకాశం ఉన్న మార్గాలు, సమస్యాత్మక ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచడంతోపాటు, అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకోవాలని తెలిపారు. అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సీపీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు,సివిల్ సప్లైస్ అధికారులు కె. శ్రీనాథ్ (డీసీఎస్‌వో), సంతోష్ సింగ్ (డీటీ, పెద్దపల్లి), ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ బలోపేతంపై పీఏసీ సమావేశంలో విస్తృత చర్చ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయ, సంస్థాగత వ్యవహారాలపై హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా సమష్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని నాయకులు చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ జాతీయ కార్యదర్శి సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, గంప వేణుగోపాల్, మంథని, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, ఆగస్టు 25/అక్షరం న్యూస్ –:

పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు పారదర్శకంగా పంపిణీ చేసినట్లు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మందమర్రి మండల కేంద్రంలోని ఆర్.కె. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల లక్కీ డ్రా కార్యక్రమానికి మంచిర్యాల డి.సి.పి ఎంగడి భాస్కర్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ, ఇందిరమ్మ ఇండ్లు పి.డి. బన్సీలాల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, ఈ క్రమంలో పారదర్శకమైన కేటాయింపు కొరకు అర్హులైన లబ్ధిదారులకు లక్కీ డ్రా నిర్వహించి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా లక్కీ డ్రా పద్ధతిన పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు బకాయిల కోసం బీజేపీ పోరుబాట





- **రామచందర్‌రావు 48 గంటల నిరాహార దీక్ష విరమణ.. కార్యక్రమానికి హాజరైన కందుల సంధ్యారాణి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు చేపట్టిన 48 గంటల నిరాహార దీక్ష మంగళవారం ముగిసింది. 'ఫీజు బకాయి--బీజేపీ లడాయి' పేరుతో ఆగస్టు 24న నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రారంభమైన ఈ దీక్షకు విద్యార్థులు, నిరుద్యోగ యువత, విద్యాసంస్థల ప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో మద్దతు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలకు సంబంధించి సుమారు రూ.15 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని బీజేపీ ఆరోపించింది. ఈ బకాయిల కారణంగా సుమారు 40 లక్షల మంది విద్యార్థుల బ. ˇ వి ష ˇ య త ˇ ు ప్రభావితమవుతోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రామచందర్‌రావు రెండు రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష ముగింపు కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి హాజరయ్యారు. రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఈనుగాల పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రామచందర్‌రావు ఆరోగ్యం క్షీణించడంతో వైద్యుల సూచనల మేరకు బీజేపీ నాయకులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నిప్పురవ్వల్లా పోరాడిన విద్యార్థులు నేడు తమ ఫీజు బకాయిల కోసం ప్రభుత్వాన్ని కోరాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సంధ్యారాణి హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే విద్యార్థులతో కలిసి మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రామచందర్‌రావు ప్రకటించారు. "విద్యార్థుల బకాయిలు విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం కాపాడాలి. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పాడే కట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి" అని కందుల సంధ్యారాణి హెచ్చరించారు.

# పచ్చదనాన్ని కాపాడటం ద్వారా సమతుల్య వాతావరణం





- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా మందమర్రి, ఆగస్టు 25/ అక్షరం న్యూస్ –:

మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా సమతుల్య వాతావరణాన్ని నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి వనంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా భావితరాలకు సహజమైన సమతుల్య వాతావరణాన్ని అందించ వచ్చని తెలిపారు. చెట్ల ద్వారా మనకు కావలసిన సహజ వాయువు, ఆరోగ్య కరమైన ఆహారం, ఆ ( శ ˇ య ˇ ు ం లభిస్తాయని, వర్షాలు సమృది ధగా ఉ ం టా య ˇ ు ని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం రోజున 4 లక్షల మొక్కలను నాటడం జరిగిందని, జిల్లాకు నిర్దేశించిన 41 లక్షల మొక్కల లక్ష్యాన్ని దాదాపు 80 శాతం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాలని, సమతుల్య వాతావరణ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులతో ముందస్తు రాఖీ వేడుకలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని టూ ఇంక్లైన్ మైన్‌లో సింగరేణి కార్మికులతో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన పండుగ అన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, పరస్పర రక్షణకు రాఖీ ప్రతీకగా నిలుస్తుందన్నారు. రాఖీ కేవలం దారం కాదని, ఆత్మీయ బంధం, పరస్పర నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు భూమి పొరల్లోకి వెళ్లి ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారని, సురక్షితంగా బయటకు వచ్చే వరకు వారి ప్రాణాలకు ఎలాంటి గ్యారెంటీ ఉండదన్నారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోనూ తమ ప్రాణాలను లెక్కచేయకుండా బొగ్గును వెలికి తీసి దేశానికి, రాష్ట్రానికి వెలుగునిస్తున్న సింగరేణి కార్మికుల సేవలు, త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. వారి ధైర్యం, అంకితభావానికి సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులను సోదరులుగా భావించి రాఖీలు కట్టడం ఎంతో సంతోషంగా ఉందని, వారి సంక్షేమం, భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సంధ్యారాణి అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కులు, సంక్షేమం కోసం బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, కోడూరి రమేష్, తడగొండ నరసయ్య, బండారి ఆకునూరి రమేష్, శ్యామ్ బియ్యాల మహేందర్, బూడిద హర్ష, జక్కుల పద్మ-ప్రవీణ్, కొట్టే నరేష్, చింతం అంజి, ఎల్తూరి సరిత-రాజయ్య, మీస వికాస్ తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ నీటి కోసం బీఆర్ఎస్ ధర్నా




సూర్యాపేట /నేరేడుచర్ల, ఆగస్టు 26:అక్షరం న్యూస్

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల చౌరస్తాలో బుధవారం ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు, హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల నాయకులు పాల్గొంటారు. రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనులకు వెంటనే అనుమతులు ఇవ్వాలి.. అధికారుల్ని కోరిన మేయర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు వెంటనే అనుమతులు ఇవ్వాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ -- ఇన్ -- చీఫ్ వై . సాయపరెడ్డి ని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కోరారు. మంగళ వారం హైదరాబాద్ లోని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ప్రదాన కార్యాలయంలో స్వయంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా రామగుండం నగరంలో యు ఐ డి ఎఫ్ పథకం ద్వారా రూ 50.00 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన పలు రివైజ్డ్ పనులకు సాంకేతిక అనుమతులు, పరిపాలనా మంజూరు ఇవ్వాలని కోరారు. అలాగే డి ఎం ఎఫ్ టి నిధులు రూ 6.85 కోట్లతో ప్రతిపాదించిన నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణం , టి యు ఎఫ్ ఐ డి సి పథకం ద్వారా రూ 4.00 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు సంబందించి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు . అంతే కాకుండా గత కొంత కాలంగా నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను కూడా వెంటనే భర్తీ చేసి అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగడానికి సహకరించాలని కోరారు. ఈ మేరకు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్ -- ఇన్ -- చీఫ్ సానుకూలంగా స్పందించారని మేయర్ తెలిపారు కాగా మేయర్ అంతకుముందు హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రాజకీయ, సంస్థాగత అంశాలతో పాటు జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గాల వారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారని మేయర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంచడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాల్సిన అవసరంపై కూడా చర్చ జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సమావేశంలో సూచించారని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్. రాజ్ ఠాకూర్ , పి సి సి ప్రదాన కార్యదర్శి శ్రీనుబాబు , నాయకులు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి , గంప వేణుగోపాల్ హాజరయ్యారని ఆయన తెలిపారు.

## హత్యకు గురైన దంపతుల కుటుంబానికి అండ

సూర్యాపేట/మోతే, ఆగస్టు 25: అక్షరం న్యూస్ బిక్య తండాలో హత్యకు గురైన బుబా, నాగులు దంపతుల కుటుంబాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ పరామర్శించి భరోసా కల్పించారు. అట్రాసిటీ కేసు కింద మొదటి విడతగా రూ.4.20 లక్షల పరిహారం మంజూరు ఉత్తర్వులను కుటుంబ సభ్యులకు అందజేశారు.నిందితులకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. డీఎస్పీని దర్యాప్తు అధికారిగా నియమించి, నిపుణులైన న్యాయవాదుల సలహాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్పీ నరసింహ తెలిపారు.





# బీసీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తా







- **బీసీ సంక్షేమ కమిటీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ ప్రాథమిక సమావేశం మంగళవారం జరిగింది. కమిటీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమావేశంలో శాసనసభ, శాసనమండలికి చెందిన కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు ముఖ్య అతిథులు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.అధ్యక్షుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తనను కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని కేవలం గౌరవంగా కాకుండా గొప్ప బాధ్యతగా భావిస్తున్నానని, చిత్తశుద్ధి, అంకితభావం, నిష్పక్షపాతంతో విధులు నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం, అభ్యున్నతి, అభివృద్ధి కోసం కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు.బీసీలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సవాళ్లను గుర్తించి, కమిటీ సభ్యుల సమిష్టి సహకారం తో ఆచరణాత్మకమైన, శాశ్వత పరిష్కారాలను కనుగొనాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల అమలును సమీక్షించి, వాటి ప్రయోజనాలు అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.విద్య, ఉపాధి, వైద్య సదుపాయాల్లో ఉన్న లోపాలను గుర్తించడం, బీసీల సామాజిక, ఆర్థిక సాధికారతకు అవసరమైన కొత్త చర్యలను ప్రభుత్వానికి సిఫార్సు చేయడం తమ ప్రధాన ప్రాధాన్యతలని మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి జాప్యం లేకుండా చేరేలా కృషి చేస్తామని తెలిపారు.




# వనమహోత్సవంలో భాగంగా మెగా ప్లాంటేషన్





సూర్యాపేట/నేరేడుచర్ల , ఆగస్టు 25:అక్షరం న్యూస్ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పరిధిలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.వైస్ చైర్‌పర్సన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కమిషనర్ చెన్నబోయిన నాగరాజు పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించేందుకు సహకరించాలని వారు కోరారు.“మొక్క నాటుదాం--పర్యావరణాన్ని కాపాడుదాం--పచ్చని తెలంగాణను నిర్మిద్దాం” అనే నినాదంతో ప్రజలు మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వనమహోత్సవంలో పచ్చదనానికి శ్రీకారం...







- **పచ్చదనం పరిమళించాలి,పర్యావరణం పరిరక్షించాలి...**

సూర్యాపేట /నేరేడుచర్ల/ ఆగస్టు 25:అక్షరం న్యూస్

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి సులోచన రాణి ఆదేశాల మేరకు కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.కళాశాల ప్రిన్సిపాల్ నీరజ కార్యక్రమాన్నిప్రారంభించి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి వనపర్తి శ్రీనివాసులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నీరజ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని సూచించారు. కళాశాల ఆవరణను పచ్చదనంతో నింపడంతో పాటు సమాజంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణ, డా. ఎం. సైదులు, ప్రణతి, వెంకన్న, సునీత, నరేందర్, ప్రసాద్, అంజయ్య, నరసింహాచారి, గణేశ్, వీరు, వెన్నెల, జానకిరాంరెడ్డి, అపర్ణ, వీరేశ్, అన్వేష్, రమేష్‌తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. “మొక్కను నాటుదాం--పర్యావరణాన్ని కాపాడుదాం” అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



సూర్యాపేట, టౌన్ /ఆగస్టు 25:అక్షరం న్యూస్

పర్యావరణ పరిరక్షణతో పాటు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ హరి సింగ్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత పిలుపునిచ్చారు. పట్టణంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ హరి సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హరి సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి పట్టణం, గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. మొక్కల పెంపకాన్ని నిరంతర కార్యక్రమంగా కొనసాగించాలని అన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మొక్కలు నాటడం మాత్రమే కాకుండా అవి పెరిగే వరకు సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను నియంత్రించేందుకు పచ్చదనం పెంపొందించడం అత్యవసరమని పేర్కొన్నారు. పట్టణంలో అధిక సంఖ్యలో చెట్లు పెంచడం ద్వారా వాతావరణ సమతుల్యత ఏర్పడి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు.పట్టణంలో నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి ప్రతి చుక్కను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించవచ్చని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హనుమాన్ రెడ్డి, వైస్ చైర్మన్ షఫీవుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు నాగుల వాసు, గండూరి రమేష్, కొణతం రాజేష్ రెడ్డి, ఈఈ కిరణ్, డీఈ ప్రణయ్ రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్లు అజీముద్దిన్, ఎస్‌ఎస్‌ఆర్ ప్రసాద్, వనమహోత్సవం ఇన్‌చార్జిలు వసుంధర, వసీం తదితరులు పాల్గొన్నారు.

## వాణి విద్యార్థుల ప్రతిభకు ప్రథమ స్థానం

- **ట్రినిటీ ఐడియా స్పార్క్--2026లో అదరగొట్టిన పదో తరగతి విద్యార్థులు**



రామగిరి, పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 25 (అక్షరం న్యూస్): పెద్దపల్లిలోని ట్రినిటీ సీబీఎస్ఈ క్యాంపస్‌లో నిర్వహించిన ట్రినిటీ ఐడియా స్పార్క్--2026 పోటీల్లో వాణి సెకండరీ పాఠశాల పదో తరగతి విద్యార్థులు వి జస్వీ, స్ . రిషిత ప్రథమ బహుమతి సాధించి సత్తా చాటారు.స్థానిక పోటీదారులతో పాటు తమిళనాడు నుంచి ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా పాల్గొన్న విద్యార్థులతో పోటీపడిన జస్వీ, రిషితలు తమ వినూత్న నమూనా, సృజనాత్మక ఆలోచన, ప్రభావవంతమైన ప్రజెంటేషన్‌తో న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు.పోటీలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న వీరికి రూ.5,000 నగదు బహుమతి లభించింది. విద్యార్థుల ప్రతిభను ట్రినీటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ విజయం తమ పాఠశాలకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## ఓటాయి గ్రామంలో ఘనంగా వనమహోత్సవం




మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఆగస్టు 25(అక్షరం న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరోజు రమాదేవి గారు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలు అనగా రావి,నేరేడు, కానుగ, వేప, బాదం మొక్కలను నాటినారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరోజు రమాదేవి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వన మహోత్సవం కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం కోసం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్య కరమైన వాతావరణం ను అందించడం కొరకే ఈ కార్యక్రమం కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా ఒక మొక్కను నాటి సంరక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వన ప్రేమి, ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ పులుసం సాంబయ్య, ఉపాధ్యాయ బృందం అజ్మీరా కోటేశ్వర్, భూక్యా దశరథ్ కుమార్, భూక్యా రమేష్, పినబోయిన శ్యామల,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# 27న రామగుండంలోని 60 డివిజన్లో వార్డు సభలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ ) కు సంబందించి ఈ నెల 27 వ తేదీన వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. ఈ మేరకు వార్డు అధికారులు , వార్డు సహాయకులు , బి ఎల్ ఓ సూపర్ వైజర్లతో ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో మంగళ వారం సన్నాహక సమావేశం నిర్వహిశీచారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముసాయిదా జాబితాలో ఉన్న ఓటర్ల పేర్లు చదవడం , ముసాయిదాపై అభ్యంతరాలు , ఫారం నెం . 6, 7 , 8 స్వీకరించడం కొరకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆదేశాలననుసరించి ఈ వార్డు సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రామగుండం నియోజకవర్గ పరిధిలో 2, 13, 990 ఓటర్లకు 1, 83, 233 ఓటర్ల పేర్లు మాత్రమే ముసాయిదా లో ప్రకటించిన నేపథ్యంలో పెద్ద ఎత్తున అభ్యంతరాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. నో మ్యాపింగ్ కింద 5500 మందికి , అనామలీస్ కింద 49, 034 మందికి నోటీసులు జారీ చేసి వారి వద్ద నుండి అవసరమైన ధృవీకరణ పత్రాలు తీసుకోవాలని అన్నారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసి అర్హత ఉన్న ఏ ఒక్క ఓటర్ కూడా జాబితా నుండి తప్పి పోకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , రామగుండం , అంతర్గాం , పాల కుర్తి మండలాల తహశీల్దార్ లు రవీందర్ , ప్రసాద్ , సునీత తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27 న వార్డు సభలు నిర్వహించనున్న ప్రాంతాలు మండల పరిషత్ పాటశాల , పి కె రామయ్య కాలనీ ( 1 వ డివిజన్ ) , వినాయక మండపం, నర్రసాలపల్లి ( 2 వ డివిజన్ , ప్రశాంత్‌నగర్ బోర్డు, హనుమాన్ గుడి దగ్గర ( 3 వ డివిజన్ ) , వినాయక మండపం, ఉదయ్ నగర్ ( 4 వ డివిజన్ ) , వినాయక మండపం, గంగా నగర్ ( 5 వ డివిజన్ ) , జనగామ గ్రంథాలయం ( 6 వ డివిజన్ ) , జి ఎం కాలనీ హనుమాన్ దేవాలయం ( 7 వ డివిజన్ ) , అంగన్‌వాడీ కేంద్రం, బాపూజీనగర్ ( 8 వ డివిజన్ ) , ప్రెస్‌క్లబ్ ఎదురుగా, వినోభా నగర్ ( 9 వ డివిజన్ ) , సుదర్శన్ హాస్పిటల్ వీధి ( 10 వ డివిజన్ ) శ్రీ రామ యూత్ అసోషియేషన్ ఎదురుగా ( 11 వ డివిజన్ ) , మహిళాభవన్ ( 12 వ డివిజన్ ) , సీనియర్ సిటిజన్ పార్క్ ( 13 వ డివిజన్ ) , శివాలయం సమీపంలో, రాజీవ్ నగర్( 14 వ డివిజన్ ) మ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వెంకట్రావుపల్లి ( 15 వ డివిజన్ ) , శ్రీ వాణి ప్లే స్కూల్ షిర్కే బస్ స్టాప్ ( 16 వ డివిజన్ ) , సంతోష్ నగర్ వినాయక మండపం ( 17 వ డివిజన్ ) , హనుమాన్ దేవాలయం వద్ద ( 18 వ డివిజన్ ) , అల్లూరు మర్రిచెట్టు ( 19 వ డివిజన్ ) , జెడ్ పి హెచ్ ఎస్ , న్యూ మారేడుపాక ( 20 వ డివిజన్ ) , హనుమాన్ దేవాలయం, లక్ష్మీపురం ( 21 వ డివిజన్ ) , గౌతమినగర్ సొసైటీ కార్యాలయం ( 22 వ డివిజన్ ) , అంబేద్కర్ భవన్ ( 23 వ డివిజన్ ) , వినాయక మండపం , పి టి ఎస్ , ( 24 వ డివిజన్ ) , హనుమాన్ టెంపుల్ రోడ్ ( 25 వ డివిజన్ ) , హనుమాన్ టెంట్ హౌస్. రైల్వే స్టేషన్ సమీపంలో ( 26 వ డివిజన్ ) , ముబారక్ నగర్ బోర్డు ప్లై ఓవర్ దగ్గర ( 27 వ డివిజన్ ) , మర్రిచెట్టు సెంటర్ గ్రామం రామగుండం ( 28 వ డివిజన్ ) , లింగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ( 29 వ డివిజన్ ) , మజీద్ కార్నర్ ( 30 వడివిజన్ ) , చిలకలయ్య దేవాలయం ( 31 వ డివిజన్ ) , దుర్గయ్యపల్లి ప్రభుత్వ పాఠశాల ( 32 వడివిజన్ ) , అంబేద్కర్ భవన్ ( 33 వ డివిజన్ ) , శ్రీనివాస్ లాడ్జ్ ఎదురుగా లేన్, కృష్ణ నగర్ ( 34 వ డివిజన్ ) , బుచ్చయ్య దుకాణం దగ్గర వినాయక మండపం ( 35 వ డివిజన్ ) , ఎల్ బి యూత్ ( 36 వ డివిజన్ ) , డాక్టర్ సదానందం క్లినిక్ దగ్గర ( 37 వ డివిజన్ ) , మల్లికార్జున్ నగర్ సిటిజెన్ హౌజ్ ( 38 వ డివిజన్ ) , అంబేద్కర్ భవన్ ( 39 వ డివిజన్ ) వడ్ల సంఘం ( 40 వ డివిజన్ ) , సీనియర్ సిటిజన్ హాల్ ( 41 వ డివిజన్ ) , వినాయక మండపం ( 42 వ డివిజన్ ) అంగన్‌వాడీ కేంద్రం నం 104 ( 43 వ డివిజన్ ) , ఆదర్శ పాఠశాల ( 44 వ డివిజన్ ) , వినాయక మండపం ( 45 వ డివిజన్ ) , మండల పరిషత్ పాటశాల , పోలీసు బడి, ( 46 వ డివిజన్ ) , లక్ష్మీ గణపతి కిరాణం ( 47 వ డివిజన్ ) , వినాయక మండపం చంద్ర బాబు కాలనీ ( 48 వడివిజన్ ) నారాయణ్ స్కూల్ దగ్గర ( 49 వ డివిజన్ ) , వంక బెండు దగ్గర, వినాయక మండపం ( 50 వ డివిజన్ ) , స్వతంత్ర చౌక్, పాత పోస్టాఫీస్ ( 51 వ డివిజన్ ) , అబ్దుల్ కలాం విగ్రహం అడ్డగుంటపల్లి ( 52 వ డివిజన్ ) , , తిరుమలనగర్ ( 53 వ డివిజన్ ) , జవహర్ నగర్ ( 54 వ డివిజన్ )తిలక్‌నగర్ గణేష్ మందిరం దగ్గర ( 55 వ డివిజన్ ) , గణేష్ మందిర్ దగ్గర ( 56 వ డివిజన్ ) , మహిళా భవన్ ( 57 వ డివిజన్ ) ద్వారకానగర్, యు పి హెచ్ సి ( 58 వ డివిజన్ ) , మహిళా భవనం ( 59 వ డివిజన్ ) , మార్టిన్ నగర్ వాటర్ ట్యాంక్ ఎదురుగా ( 60 వ డివిజన్ ) .

# సీఈఐఆర్‌తో పోయిన సెల్‌ఫోన్లకు భద్రత





- **రూ.27.40 లక్షల విలువైన 142 ఫోన్లు స్వాధీనం**
- **యజమానులకు అప్పగించిన రామగుండం పోలీసులు**
- **సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి: సీపీ అంబర్ కిషోర్ ఝా**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సెల్‌ఫోన్ పోయినా.. దొంగిలించబడినా బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయడంతో పాటు సమీప పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ప్రత్యేకంగా చేపట్టిన చర్యల్లో రూ.27.40 లక్షల విలువైన 142 సెల్‌ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ ఫోన్లను వాటి అసలు యజమానులకు సీపీ చేతుల మీదుగా అందజేశారుపోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నేర పరిశోధన విభాగం ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో నేర పరిశోధన విభాగం, సమాచార సాంకేతిక విభాగం బృందాలు ప్రత్యేకంగా పనిచేసి పోయిన, దొంగిలించబడిన సెల్‌ఫోన్ల ఆచూకీని గుర్తించాయి. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ రికవరీ కోసం నేర పరిశోధన విభాగంతో పాటు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 10,420 మంది సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదు చేయగా, పోలీసులు 3,717 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వాటి యజమానులకు అప్పగించినట్లు సీపీ తెలిపారు. తాజాగా ప్రత్యేక బృందాలు శ్రమించి మరో 142 ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీఈఐఆర్ పోర్టల్ పోయిన లేదా దొంగిలించబడిన సెల్‌ఫోన్లను గుర్తించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని సీపీ వివరించారు. పోర్టల్‌లో ఫోన్ వివరాలను నమోదు చేసి దానిని నిరోధించడం ద్వారా ఇతర రాష్ట్రాల్లో, ఇతర నెట్‌వర్క్‌లలో కూడా వినియోగించకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు. దీంతో దొంగిలించిన ఫోన్‌ను అక్రమంగా ఉపయోగించడం కష్టతరమవుతుందని తెలిపారు.ప్రస్తుత కాలంలో సెల్‌ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలక సాధనంగా మారిందని, నగదు చెల్లింపులు, ఆన్‌లైన్ దరఖాస్తులు, వ్యక్తిగత సమాచారం తదితర అవసరాలకు మొబైల్‌పైనే ఆధారపడుతున్నారని సీపీ పేర్కొన్నారు. అందువల్ల ఫోన్ పోయిన వెంటనే ఆలస్యం చేయకుండా సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సెల్‌ఫోన్ చోరీలను అరికట్టడంతో పాటు పోయిన ఫోన్లను తిరిగి యజమానులకు చేరవేయడంలో ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్, నేర పరిశోధన విభాగం ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, వై.కృష్ణారెడ్డి, టి.గోపి, పి.బాలాజీ వరప్రసాద్, సమాచార సాంకేతిక విభాగం ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఎస్ఐలు బి.జీవన్, ఎం.చంద్రశేఖర్, ఎం.ఏ.నసీర్, ఎం.శివకేశవులు, కె.భాస్కర్ రావు, బి.భూమన్న, బి.శిరీష, శెట్టి లలితతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

- **ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్ హామీ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సుల్తానాబాద్ ప్రాంతంలోని రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా హామీ ఇచ్చారు. మంగళవారం రామగుండంలోని ఎన్టీపీసీలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నీరటి శంకర్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ ప్రాంతానికి చెందిన రైస్ మిల్ కార్మిక నాయకులు బాబర్ సలీం పాషాను కలిసి కార్మికుల సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా రైస్ మిల్లుల్లో కార్మికులు తక్కువ వేతనాలు, అధిక పని గంటలు, పని ప్రదేశాల్లో ఇబ్బందులు, కనీస సౌకర్యాల కొరత, కార్మిక హక్కుల అమలు వంటి పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏళ్లుగా మిల్లుల్లో శ్రమిస్తున్నప్పటికీ తమ శ్రమకు తగిన వేతనాలు, సౌకర్యాలు అందడం లేదని తెలిపారు.కార్మికులతో అధిక గంటలు పని చేయిస్తూ, అందుకు అనుగుణంగా వేతనాలు చెల్లించకపోవడం, కార్మికుల సంక్షేమం పట్ల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి అంశాలను నాయకులు ప్రస్తావించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కార్మిక నాయకులు వివరించిన సమస్యలపై బాబర్ సలీం పాషా, ఐఎన్టీయూసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్ సానుకూలంగా స్పందించారు. రైస్ మిల్ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఐఎన్టీయూసీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యల పరిష్కారానికి నాయకులు హామీ ఇవ్వడంపై రైస్ మిల్ కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ కార్మిక నాయకులు పురం హరికిషన్ రావు, వేగోళం శంకర్ గౌడ్, చొప్పరి శ్రీనివాస్, పోషవేణి బాలకిషన్, రెడ్డి ఐలయ్య, చొప్పరి వెంకటేష్, కంకణాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్ స్కూల్‌లో ఘనంగా వనమహోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 25: స్కూల్ ఎకో క్లబ్ కార్యక్రమంలో భాగంగా వెల్ది మోడల్ స్కూల్‌లో వంగ ళ వారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్, ఎకో క్లబ్ ఇన్‌చార్జి గణేష్ కందగట్లతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ చెట్లు పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు కట్ట, శ్రీధర్ మల్లం,వినీల, జయశ్రీ, సురేఖ బిదార్‌కోట, షహానా సుల్తానా, మాలతి, రాజయ్య, పార్వతి, వసంత మాధురి, శశికుమారి, రుద్రమదేవి, శ్రీను దారం, సౌజన్య ప్రియ, బాలరాజు, రేణుక, వెనిల్, గుగులోతు బాలరాజు విద్యార్థులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన తొట్ల తిరుపతి యాదవ్

- **బుధవారం పేటలో పెంద్రు మధుసూదన్ రెడ్డి కుటుంబానికి పరామర్శ**



రామగిరి ,( పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 25 అక్షరం న్యూస్:
రామగిరి మండలం బుధవారం పేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన కీర్తిశేషులు పెంద్రు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మంగళవారపరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో రామగిరి తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఉపసర్పంచ్ మొగిలి నరేష్ యాదవ్, మాజీ సర్పంచ్ ఎరుకల ఓదెలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ (ఎం)సీనియర్ నేత సారంపల్లి కి ఘన నివాళి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 25: సిపిఐ (ఎం)సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి వయోభారంతో బాధపడుతూ,శ్వాస కోశ సంబంధ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.అయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులు ప్రముఖుల సందర్శనార్థం హైదరాబా దులోని ఎంబి భవన్ లో ఉంచగా అయన మరణ వార్త తెలుసుకున్న సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి , సిపిఐ పార్టీ ప్రముఖులతో కలిసి వెళ్లి సారంపల్లి మల్లారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించా రు.ఈ సందర్బంగా యాదగిరి మాట్లాడుతూ... ఉమ్మడి వరంగల్ జిల్లాలో సిపిఐ పార్టీ విచ్చిన్నమవుతున్న సమయం లో కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని పునర్నిర్మాణంలో పార్టీని,రైతు సంఘాన్ని విస్తరింపజేయడం లో అయన ఎనలేని కృషి చేసారని అయన అన్నారు. భూస్వాముల భారీ నుండి పేద,దళితుల భూములు కాపాడేందుకు అనేక పోరాటాలు చేసారని గుర్తు చేసారు.రైతంగా సమస్యలపై, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి అని అయన కొనియాడారు. ఆయన నిత్యం ప్రజల కొరకు చేసిన పోరాటాలు చిర స్థాయి గా నిలిచిపోతాయని అన్నారు.

# నైపుణ్యంతో వాహనం నడపాలి... బాధ్యతతో విధులు నిర్వహించాలి






- **పోలీస్ డ్రైవర్లకు భద్రత,నైపుణ్యం, సేవా బాధ్యతపై ప్రత్యేక శిక్షణ**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ వాహనాలను నడిపే డ్రైవర్లు మరింత నైపుణ్యం, అప్రమత్తత, బాధ్యతతో విధులు నిర్వహించాలనే ఉద్దేశంతో, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు "నైపుణ్యంతో వాహనం నడపాలి... బాధ్యతతో విధులు నిర్వహించాలి" అనే నినాదంతో పోలీస్ డ్రైవర్లకు భద్రత, నైపుణ్యం,సేవా బాధ్యతపై ఒకరోజు ప్రత్యేక పునశ్చరణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.
రామగుండం పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై పోలీస్ డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,పోలీస్ డ్రైవర్లు ఎల్లప్పుడూ శారీరక దృఢత్వం, అప్రమత్తత, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. డ్రైవర్‌పై అధికారులు, సిబ్బంది, ప్రజల భద్రత ఆధారపడి ఉంటుందని, అందువల్ల ఒత్తిడి, భయం,కోపం లేదా అనారోగ్య పరిస్థితుల్లో వాహనం నడపకూడదని స్పష్టం చేశారు.పోలీస్ వాహనాన్ని సొంత వాహనంలా భావించి,దాని పరిశుభ్రత,నిర్వహణ, సాంకేతిక స్థితిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వాహనం శుభ్రంగా, క్రమబద్ధంగా ఉండటం డ్రైవర్ క్రమశిక్షణకు ప్రతిబింబమని తెలిపారు.అదేవిధంగా విధి నిర్వహణలో మాటపై నియంత్రణ, గోప్యత,సత్స్వభావం పాటించాలని, వాహనంలో జరిగే అధికారిక విషయాలను బయటకు వెల్లడించకూడదని సూచించారు.పోలీస్ వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ వేగాన్ని నియంత్రించి, అప్రమత్తంగా వాహనాలు నడపాలని తెలిపారు.వాహనాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండటంతోపాటు, అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించేలా డ్రైవర్లకు ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలీస్ విధుల్లో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని కమిషనర్ పేర్కొన్నారు.అధికారులు, సిబ్బందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంతోపాటు, అత్యవసర సమయాల్లో వేగంగా, సమర్థవంతంగా స్పందించాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉంటుందని అన్నారు. ప్రతి ప్రయాణంలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, నైపుణ్యంతో, అప్రమత్తతతో,పూర్తి బాధ్యతతో వాహనాలు నడపాలని పోలీస్ కమిషనర్ డ్రైవర్లకు సూచించారు.డ్రైవర్ల సంక్షేమం, వైద్య సదుపాయాలు, ఇతర అవసరాలను తీర్చేందుకు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మంచి డ్రైవింగ్, క్రమశిక్షణతో పోలీస్ శాఖకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.వీఐపీ కాన్వాయ్‌లో అత్యంత అప్రమత్తతతో వాహనం నడిపి ప్రమాదాన్ని నివారించిన డ్రైవర్ శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా సీపీ అభినందించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీలు ప్రతాప్,రమేష్,ఆర్ఐ ఎంటీఓ మల్లేశం, రమేష్,ఆర్ఎస్ఐ సరిత,సీసీ సందీప్, ఇతర పోలీస్ అధికారులు,డ్రైవర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులను అన్ ఫిట్ చేయాలి

- **టీబీజీకేఎస్ డిమాండ్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
సింగరేణి గని ప్రమాదాలలో గాయపడి, ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులను, కాలుష్యం కోరల్లో చిక్కుకొని అనారోగ్యంతో చికిత్స పొందుతూ మెడికల్ బోర్డు కు హాజరవుతున్న కార్మికులందరికీ (ఇన్వాల్యుడేట్) అన్ ఫిట్ చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆరోగ్యం బాగాలేక సతమతమవుతున్న అనేకమంది కార్మికులు మెడికల్ అన్ఫిట్ కోసం ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. కళ్ళు కనిపించని వారు నడవలేని వారు అనేక బాధలతో సతమతమవుతున్న కార్మికులను అన్ఫిట్ చేయకుండా తిప్పించుకుంటున్నారని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో జరుగుతున్న ప్రమాదాల నివేదికలో సింగరేణి సంస్థ అగ్రభాగాన ఉందని వారు పేర్కొన్నారు. ప్రకృతి విరుద్ధంగా పనులు నిర్వహించే గని కార్మికులు ప్రమాదాల బారిన పడినప్పుడు, అవయవాలకు, కండరాలకు తగిలిన దెబ్బల వలన కార్మికుడు నిత్యం తీవ్రమైన నొప్పులను అనుభవిస్తూనే విధులకు హాజరవుతున్నారని వారు పేర్కొన్నారు. భూగర్భ గనుల్లో వెలువడే విషవాయువులు, బొగ్గు, బండ దుమ్ము, పని స్థలాలలో అధిక వేడి, గాలి కొరత వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని వెల్లడించారు. ఓపెన్ కాస్ట్ గనులలో నడిచే భారీ యంత్రాలు మరియు డిపార్ట్మెంట్ పని స్థలాలలో కూడా విపరీతమైన దుమ్ము, ధూళి





వెలువడుతున్నాయని పేర్కొన్నారు. ఇవి కూడా కార్మికుడిని ఊపిరితిత్తులు, కాలేయం, గుండె, నరాల బలహీనత, ఎముకల గట్టితనం లోపించడం, కండరాలు బలహీనపడటం లాంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవటానికి సింగరేణి సంస్థ ఉచితంగా వేసిన టీకాల వలన కూడా కార్మికులు అనారోగ్యం పాలవుతున్నట్లు పలువురు మేధావులు, రీసెర్చ్ స్కాలర్లు పేర్కొంటున్నారని తెలిపారు. సింగరేణి విస్తరించి ఉన్న పారిశ్రామిక ప్రాంతాలలో వెలువడుతున్న కాలుష్యం వలన క్యాన్సర్ లాంటి రోగాలు కూడా ఏలాంటి దురలవాట్లు లేని వారికి వస్తున్నాయని, ఇది అత్యంత ఆందోళన కలిగించే అంశమని వారు తెలిపారుఅసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా ఐ ఎన్ టి యు సి, ఏ ఐ టి యు సి కార్మిక సంఘాలు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు కు హాజరయ్యే వారందరినీ అన్ ఫిట్ చేయడం ద్వారా తమ చిత్తశుద్ధిని చాటాలని వారు కోరారు.దేశంలోని బొగ్గు సంస్థల్లో జరిగే ప్రమాదంలో 70 శాతం సింగరేణి గనులలో జరగడం అత్యంత ఆందోళనకరమైన వారు తెలిపారు. గడిచిన మూడేళ్లలో దేశంలో జరిగిన బొగ్గు గని ప్రమాదాలలో సింగరేణి సింహం భాగంలో ఉందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రమాదాల, నివారణకు యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కార్మికుల ప్రాణాల రక్షణకు బాధ్యత వహించాలని వారు పేర్కొన్నారు.

## కొండ్ర లింగమూర్తి కుటుంబానికి రూ.1,07,500 ఆర్థిక సహాయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొండ్ర లింగమూర్తి కుటుంబానికి అండగా నిలిచేందుకు ఎన్‌టీపీసీ రామగుండం సీహెచ్‌పీ నిర్వహణ, నిర్వహణ విభాగానికి చెందిన అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, తాత్కాలిక కార్మికులు తమ వంతు ఆర్థిక సహకారం అందించారు. అందరి సహకారంతో సమకూరిన రూ.1,07,500 మొత్తాన్ని లింగమూర్తి కుమార్తె బ్యాంకు ఖాతాలో జమ చేశారు.ఈ మొత్తాన్ని ఎన్‌టీపీసీ రామగుండం ఎఫ్‌ఎం విభాగం ఏ జిఎం హెచ్.ఎస్. బగ్గ చేతుల మీదుగా లింగమూర్తి కుమార్తె ఖాతాలో జమ చేశారు. ఈ కార్యక్రమానికి లింగమూర్తి భార్య, తల్లి, కుమార్తె, తమ్ముడు హాజరయ్యారు.ఈ సందర్భంగా కుటుంబానికి అండగా నిలిచిన అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, తాత్కాలిక కార్మికులకు శివమ్, ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి లయన్ సందినేని గోపాల్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు ఈ. వేణుగోపాల్, సీహెచ్. రామచంద్రం కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. కష్టకాలంలో కుటుంబానికి సహాయం అందించడం ద్వారా మానవతా విలువలను చాటుకున్నారని పలువురు అభినందించారు.

## రామగుండంలో ఎన్ఐఏ సోదాలపై పోలీసు కమిషనర్‌కు విశ్వహిందూ పరిషత్ వినతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం అయోధ్యనగర్‌లో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు చేపట్టిన సోదాల నేపథ్యంలో పారిశ్రామిక ప్రాంతంలో భద్రతా పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్ నాయకులు మంగళవారం రామగుండం పోలీసు కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.అయోధ్యనగర్‌కు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి ముజామిల్ ఖాన్ నివాసంలో సోమవారం జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల్లో అతడికి సంబంధించిన ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనంతరం ముజామిల్‌ను ఎన్‌టీపీసీ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించినట్లు వార్తలు వెలువడ్డాయి. గుజరాత్‌లో నమోదైన సైబర్ ఉగ్రవాద కేసు దర్యాప్తులో భాగంగానే ఈ సోదాలు జరిగినట్లు సమాచారం.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత కొంతకాలంగా అనుమానాస్పద కార్యకలాపాలపై చర్చ జరుగుతోందని తెలిపారు. గతంలోనూ జాతీయ దర్యాప్తు సంస్థలు ఈ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో దేశ భద్రతకు సంబంధించిన అంశాలను పోలీసులు అత్యంత సీరియస్‌గా తీసుకుని, అనుమానాస్పద కార్యకలాపాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.ప్రజల్లో ఎలాంటి భయాందోళనలు నెలకొనకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, అసాంఘిక మరియు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు ఎలాంటి అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి అడ్డిగొప్పుల రాజు, నగర కార్యదర్శి మునిగాల సంపత్, వెంకటస్వామి, లింగాన్న, రాజేశ్, తిరుపతి తదితర బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబురాలు




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఆగస్టు 25/అక్షరం న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఫ్రెషర్స్ డే సంబురాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగాఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, క ళాశాల అభివృద్ధి మెంబర్ మంచిర్యాల విద్యాసాగర్ హా జరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్ష ణతో చదివి ఉన్నత స్థానాలకుఎదగాలని సూచించారు. అనంతరం సీ.ఐ రాజిరెడ్డి,విద్యాసాగర్ మాట్లాడుతూ వి ద్యార్థులు క్రమశిక్షణతో చదువుపట్ల శ్రద్ధ వహించి, ఉన్న త కోర్సులు పీజీ, ఉస్మానియా క్యాంపస్ పంటి అగ్రశ్రేణి యూనివర్సిటీలో సీటు సంపాదించి సమాజంలో గౌరవ ప్రదమైన హోదాలో ఉద్యోగం సంపాదించాలని ఆకాంక్షిం చారు.కళాశాల ఏర్పడిన సమయంలో కళాశాలలో చా లా తక్కువ మంది విద్యార్థులు ప్రవేశాలు పొందేవారని ఇప్పుడు దానికి విరుద్ధంగా కళాశాలలో అడ్మిషన్లు పొం దే వారి సంఖ్య పెరగడం చాలా సంతోషకరమైన విషయ మని అన్నారు.విద్యార్థులు ఇష్టంతో కష్టపడిచదివి, మం చి ఉద్యోగం సంపాదించి, కళాశాలతో పాటు ఎల్లారెడ్డి ప ట్టణ పేరు,ప్రతిష్టలు అగ్రస్థానంలో నిలపాలని కోరారు.అ నంతరంకళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాటలు పాడి,నృత్యాలు చేసి, అందరిని అలరించారు. ఈకార్యక్రమంలో కళాశాలవైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.చం ద్రకాంత్, ఐక్యూఏసీసమన్వయకర్త డాక్టర్ వి.శంకరయ్య టిఎస్ కేసి సమన్వయకర్త శివకుమార్,శశిధర్,నాగనిక, ఎస్.చంద్రకాంత్, జి.రాణి,డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ గోదా వరి,కృష్ణ ప్రసాద్, సంతోష్,రాజు,సురేష్ రెడ్డి, సంగీత, స్వ ప్న,మహమూద్, నరేష్, లక్ష్మణ్, పవన్,వరుణ్, తదిత రులు అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలలో మేము కూడా భాగస్వామ్యం అవుతాము

- విలాసాగర్‌లో కాంగ్రెస్‌లోకి జోరుగా కొనసాగుతున్న చేరికలు
- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రణవ్



కరీంనగర్/ జమ్మికుంట/ ఆగస్టు 25/ అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికల జోరు కొనసాగుతోంది. తాజాగా జమ్మికుంట మండల పరిధిలోని విలాసాగర్ గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు అందేలా కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరశు రామారావు, పొనగంటి మల్లయ్య, సారంగపాణి, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలి సర్పంచ్



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 25అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవాన్ని పురస్కరించుకొని. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలని మొక్కలు నాటడం కాదు వాటిని రక్షించడం కూడా మన బాధ్యత అని మొక్కలు నాటడం వల్ల సమతుల్యత కాపాడడమే కాకుండా ప్రకృతి వర్షాలు పోవడానికి దోహదపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమూల్య తోపాటు వార్డు సభ్యులు నవీన్ సి ఏ స్వప్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నాటడం ముఖ్యం కాదు వాటిని రక్షించడం కూడా మన బాధ్యత

- వన మహోత్సవం కార్యక్రమంలో సర్పంచ్



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 25 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోనిహరిపురం గ్రామంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిపురం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలు నాకడమే కాదు వాటిని రక్షించడంకూడా మన బాధ్యత అని మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా ప్రకృతి వర్షాలు కురవడానికి దోహదపడుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సుంక భాస్కర్, ఉపసర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు ఆసరి మహేందర్, మాకోటి ఓదెలు, ఫీల్డ్ అసిస్టెంట్ పర్వతాలు యాదవ్, బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముప్పు రాకేష్, బేరం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు చెట్లు మానవ వాలికి ప్రాణదారం చెట్లు లేనిదే మనిషి జీవనం లేదు.

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి.
- జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్



కరీంనగర్/ జమ్మికుంట/ ఆగస్టు 25/ అక్షరం న్యూస్ : ప్రాథమిక పాఠశాల కోరపల్లిలో వన మహోత్సవ కార్యక్రమం మంగళవారం రోజున కోరపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎం పి పి ఎస్ కోరపల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జమ్మికుంట పట్టణ సిఐ శ్రీ రామకృష్ణ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పచ్చని చెట్లు - ప్రగతి మెట్లని, చెట్లు మనిషికి ప్రాణదారం అని, చెట్లు లేనిదే మనిషి జీవనము కొనసాగడం కష్టమని అన్నారు. కాబట్టి ప్రజలందరూ తమ ఇంటి పరిసరాలలో చెట్లు నాటాలి. ప్రజలు చెట్లను కాపాడుటలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ , గ్రామ సెక్రెటరీ రామారావు , పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు దబ్బేట రవీందర్, పోతుల రాజయ్య, ఇరిగేషన్ ఏఈ, ఉపాధ్యాయులు నా కుమారి, ఎస్ శైలజ, రేఖ, పోలీస్ సిబ్బంది, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు రమాదేవి, భాగ్యరేఖ, రజిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 25:అక్షరం న్యూస్

ఓదెల మండలం కనగర్తి గ్రామ పరిధిలోని కందులపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్ కుమారుడు అభిలాష్-- రోషిణి వివాహ రిసెప్షన్ వేడుకలు మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ వివాహ రిసెప్షన్‌కు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులతో పాటు పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, వివిధ వర్గాల ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీపీలు వేముల రామ్మూర్తి, గోపగాని సారయ్య గౌడ్, , సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కొలనూరు మాజీ సర్పంచ్ దిల్లీ శంకర్, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒగ్గు కథ కళాకారులకు సర్టిఫికెట్ అందజేత



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 25అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని భీమరి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గల చిన్న కొమిర గ్రామానికి చెందిన ఒగ్గు కథ కళాకారుడు పిల్లి శ్రీనివాస్ యాదవ్ కు ఒగ్గు కథ కళాకారుల సర్టిఫికెట్ తో పాటు 3 వేల రూపాయల నగదు బహుమతి చెక్కును అందించారు ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లో ఘనంగా ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆన్సర్ రాష్ట్ర స్థాయి పురస్కార ప్రధాన కార్యక్రమం హైదరాబాదులో నిర్వహించారు తెలంగాణ జానపద కళా వారసత్వంలో విశిష్ట స్థానం కలిగిన ఒగ్గు కథ కళారూపానికి కళాకారులకు గౌరవం కల్పించే ఉద్దేశంతో ఒగ్గు కథ యూనివర్స్ 2025 ఆన్సర్ కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 25 మంది తోపాటు పిల్లి శ్రీనివాస్ కు కూడా సర్టిఫికెట్ నగదు బహుమతి చెక్కును అందజేసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సినీ నటుడు బలగం సుధాకర్ రెడ్డి ప్రొఫెసర్ వెంకటరమణ డైరెక్టర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజ మైండ్ హోటల్ మేనేజ్మెంట్ తెలంగాణ ప్రభుత్వం మేచినేని శ్రీనివాసరావు చైర్మన్ శ్రీకో ప్రాజెక్ట్ డాక్టర్ కుమారస్వామి జి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆర్ట్స్ హైదరాబాద్ సింగపూర్ రాజకుమార్ సెలక్షన్ కమిటీ డాక్టర్ జ్యోతి రెడ్డి తోపాటు కళాకారులు కవులు పాల్గొన్నారు

## కొప్పూరులో ఉచిత వైద్య శిబిరం


- బీపీ, షుగర్ పరీక్షలు.. మందుల పంపిణీ..
- పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ.. డాక్టర్ రెహమాన్..



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 25/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో మంగళవారం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు హెల్త్ క్యాంప్ నిర్వహించాలని స్థానిక సర్పంచ్ గద్ద కుమారస్వామి డాక్టర్ రెహమాన్‌ను కోరడంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు బీపీ, షుగర్‌తో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రెహమాన్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. జ్వరం, దగ్గు, జలుబు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు ఆరోగ్యం విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించడంతో పాటు సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గద్ద కుమారస్వామి, ఉప సర్పంచ్ మిరియాల రాణి, పంచాయతీ కార్యదర్శి రత్నకుమారి, వార్డు సభ్యులు సంగేం శ్రీనివాస్, ఏఎంఎన్ స్వరూప, ఆశా కార్యకర్తలు కొమ్ముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్ షిప్ పీజు రిమెంబర్స్ మెంట్ విడుదల చేయాలి




మద్నూర్ / ఆగస్టు 25 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులతో ఆటలు ఆడుకోవడం జరుగుతుందని తెలిపారు. స్కాలర్షిప్ పీజు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల యొక్క మనోభావాలను దెబ్బతీయడం జరుగుతుందని తెలిపారు. మంగళవారం రోజున మద్నూర్ మండల బిజీవైయం నాయకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి కాలేజీ నుండి గాంధీ చౌక్ గుండా పాత బస్టాండ్ వద్దకు ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేస్తూ రావడం జరిగింది. బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు తెప్ప వార్ తుకారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నార్ర సంవత్సరాలు పూర్తి కావడం జరుగుతుంది కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల పిల్లల పై చిన్న చూపు చూడటం సమంజసం కాదని తెలిపారు. వెంటనే విద్యార్థుల యొక్క బకాయిలు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. విద్యార్థుల యొక్క బకాయి పీజులు చెల్లించకుంటే రాష్ట్ర అసెంబ్లీ, సెక్రెటెట్ ను ముట్టడిస్తామని తెలిపారు. ర్యాలీ నిర్వహణ లో మద్నూర్ మండలాధ్యక్షుడు తెప్పవార్ తుకారాం, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రశాంత్, సర్పంచ్ మాధవ్, హన్మండ్లు, లక్ష్మణ్ జ్ఞానేశ్వర్, నరేష్, శివకుమార్ కిసాన్ మోర్చా కంచిన యాదవ్, రమేష్ దేశాయ్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మెనూర్ గ్రామంలో వన మహోత్సవం నిర్వహణ




మద్నూర్ / ఆగస్టు 25 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం చేపట్టడం జరిగిందని సర్పంచ్ జాంషెట్ వార్ అశోక్ పటేల్ తెలిపారు. మంగళవారం రోజున వన మహోత్సవం సందర్భంగా ఖాళీ స్థలాలలో, వ్యవసాయా క్షేత్రలలో మొక్కలు నాటి వన మహోత్సవం నిర్వహించడం జరిగింది. సర్పంచ్ అశోక్ పటేల్ మాట్లాడుతూ మొక్కలు నాటడం మూలంగా ఆ మొక్కల ద్వారా మనకు అనేక లాభాలు కలుగుతాయాని తెలిపారు. మొక్కల మూలంగా అవి ఎదిగి మనకు ప్రకృతి, ఆహ్లాదకరమైన వాతావరణం, స్వేచ్ఛమైన గాలి, కార్బన్ పిలిచి మంచి గాలి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వ్యక్తి, కుటుంబ సంరక్షణ భాగంగా మొక్కలు నాటి ప్రకృతిని పెంపొందించాలని కోరారు. పూల మొక్కలు, పండ్ల మొక్కలు, రక రకాల మొక్కలు పెట్టాలని సర్పంచ్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే మండల వ్యవసాయ అధికారి రాజు ( ఏ. ఓ.) తో కలిసి వ్యవసాయ క్షేత్రం లో వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. రైతులు వ్యవసాయ భూమిలో పెట్టినటువంటి మొక్కలను సంరక్షించి ఎదుగుదలలో భాగస్వామ్యం కావాలని వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రుల వద్దా, ఖాళీ స్థలలో మొక్కలు నాటి మెనూర్ గ్రామం హరిత హారం లాగా పచ్చదనం ఏర్పడే లాగా కృషి చేస్తానని సర్పంచ్ అశోక్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, గ్రామ సెక్టర్ అధికారి విశాల్ గౌడ్ , కాంత గౌడ్, బాలు గొండ, రాహుల్, గోపాల్, సంతోష్, బస్వంత్ పటేల్, అవినాష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగాపూర్‌లో ఆధునిక బస్‌షెల్టర్ నిర్మాణానికి చర్యలు

- మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో బస్‌స్టాండ్ పరిశీలించిన ఆర్టీసీ ఆర్ఎం భానుప్రసాద్.



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 25/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో అధ్వానంగా ఉన్న బస్‌షెల్టర్ స్థానంలో ఆధునిక బస్‌షెల్టర్ నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్ చేసిన విజ్ఞప్తిపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి. కొత్త బస్‌షెల్టర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ భానుప్రసాద్ గట్లనర్సింగాపూర్ బస్‌స్టాండ్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గట్లనర్సింగాపూర్ స్టేజీ వద్ద ఉన్న బస్‌షెల్టర్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారులు గుర్తించారు. ప్రయాణికుల సౌకర్యార్థం త్వరితగతిన ఆధునిక బస్‌షెల్టర్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు ఆర్ఎం తెలిపారు.గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. బస్‌షెల్టర్ దుస్థితిని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నిర్మాణానికి హామీ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. నూతన బస్‌షెల్టర్ నిర్మాణంతో గ్రామ ప్రజలు, ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు.ఆర్ఎం భానుప్రసాద్‌తో పాటు ఆర్టీసీ ఈఈ శ్రీకాంత్, ఏఈ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ బొడిగె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నాల మురళి, వార్డు సభ్యులు బొల్లంపల్లి షెడ్రెక్, కాసనగొట్టు సాయిరాం, బొల్లంపల్లి సుశాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి...

- మంత్రి పొన్నంను కలిసి వినతి పత్రం అందజేసిన ఇంచార్జి ప్రణవ్,మున్సిపల్ పాలకవర్గం..
- సానుకూలంగా స్పందించిన మంత్రి..



కరీంనగర్/ హుజురాబాద్/ ఆగస్టు 25/ అక్షరం న్యూస్:

హుజురాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్,కౌన్సిలర్లు.మంగళవారం రోజున సైదాపూర్ మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,వైస్ చైర్ పర్సన్ అంజలి,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్మెంట్స్ వెంటనే విడుదల చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను కూడా బేఖతర్ చేస్తుంది.
- పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా




కరీంనగర్/ జమ్మికుంట/ ఆగస్టు 25/ అక్షరం న్యూస్ :

పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ఆధ్వర్యంలోజమ్మికుంట బస్టాండ్ నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయి బోలా మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియాబర??మెట్ విడుదల చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైనా నేటికీ ప్రజా పాలన అంటూ ఉదరగొట్టడమే తప్ప విద్యార్థులకు ఇచ్చే రియంబర్స్మెంట్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదు నేడు రాష్ట్రంలో విద్యార్థులు మా స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ మాకు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. స్కాలర్షిప్స్ అంటే పాలక ప్రభుత్వాలు కేవలం ఒక సంక్షేమ పథకంలా చూస్తూ నిర్లక్ష్యం చేస్తున్నరు తప్ప అదొక సామాజిక సమస్యగా, సామాజిక బాధ్యతగా చూడడం లేదని అన్నారు. పాలక ప్రభుత్వాలు రేయం బర్స్మెంట్ విషయం లో ఆలస్యం చేయడం కారణంగా విద్యార్థులు పరీక్ష ఫీజులు, పుస్తకాల ఫీజులు, ప్రయాణ కర్చులు,హాస్టల్ ఫీజులు, ల్యాబ్ ఇతర సౌకర్యాల ఖర్చులు కట్టలేని పరిస్థితి ఏర్పడే ఒత్తిడి గురై ఇంజనీరింగ్,మెడికల్, ఫార్మసీ,డిగ్రీ,ఇంటర్ విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతూ పై చదువులకు వెళ్లలేక పోతున్నారని అన్నారు. విద్యార్థుల ఖాతాల్లోకి స్కాలర్షిప్స్ వేయడంలో ఆలస్యం కారణంగా పేద విద్యార్థుల భవిష్యత్తుకు గొడ్డలిపెట్టుగా ప్రభుత్వ విధానం ఉందని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే కమిటీల పేరుతోనే కాలయాపన చేయడం మూలంగా విద్యాసంస్థలు రోడ్డెక్కి బందులు పాటించినా, విద్యార్థులు మంత్రుల ఇండ్లు ముట్టడించిన ప్రభుత్వాలు తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి కోర్టులు సైతం చొరవ చేసుకొని విద్యార్థులకు రియంబర్స్మెంట్ ఇవ్వాల్సిందే అని ఆదేశాలు జారీ చేసిన ఏమాత్రం సోయి లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బేఖాతరు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా పేద విద్యార్థులకు ఆర్థిక సహకారంగా ఉన్న రియంబర్స్మెంట్ ను కొనసాగిస్తూ పెండింగ్ లో ఉన్న 10వేల కోట్లను తక్షణమే విద్యార్థులకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం లిపిడిఎస్యు నిర్మాణం ,విద్యారంగ సమస్యల పైన క్లాస్ బోధించారులి. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి లోకిని మల్లేష్, జిల్లా నాయకులు తాళ్లపల్లి విష్ణు, యశ్వంత్, వంశీ , శ్రీవిద్య, సంజన, అనన్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై చట్టపరమైన పోరాటాలు చేపడతాం

- మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ నేత మల్ల రాజిరెడ్డి

జ్యోతినగర్ ఎన్ టి పి సి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సుమారు ఐదు దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితాన్ని గడిపి, మావోయిస్టు ఉద్యమాన్ని వీడి ప్రజా జీవితంలోకి వచ్చిన మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామం, సత్తన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం చట్టపరమైన పోరాటాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల అరెస్టు నుంచి బయటకు వచ్చిన ఆయన గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో తన పాత మిత్రులను ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తన అభిప్రాయాలను వెల్లడించారు.మావోయిస్టు పార్టీలో సుమారు 50 సంవత్సరాల పాటు వివిధ కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేశామని మల్ల రాజిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం యువత, మహిళలు, కార్మికులు, వివిధ రంగాలకు చెందిన ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. రాజ్యాంగం స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించి ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమస్యలకు పరిష్కారం లభించకపోవడంతోనే యువతలో ఉద్యమాల వ ట్ల



ఆనక్తి పెరుగుతోందని పేర్కొన్నారు.వివిధ రాష్ట్రాల్లో యువత ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. మావోయిస్టు ఉద్యమాన్ని వీడి ప్రజా జీవితంలోకి వచ్చిన నాయకులంతా కలిసి ఒక వేదికను ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలపై చట్టపరమైన మార్గాల్లో పోరాటాలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో అరెస్టై జైళ్లలో ఉన్న మావోయిస్టు నాయకుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్న అనంతరం తదుపరి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.వివిధ రాష్ట్రాల్లో జైళ్లలో ఉన్న రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని ప్రభుత్వాలను కోరుతున్నామని మల్ల రాజిరెడ్డి తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు గడిచినా అనేక ప్రాంతాల్లో కుల వివక్ష కొనసాగుతుండటం బాధాకరమన్నారు.తన సొంత గ్రామమైన మంథని సమీపంలోని శాస్త్రులపల్లిలో 1975లోనే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేపట్టినట్లు ఆయన గుర్తుచేశారు. ఆ సమయంలో గ్రామంలో ప్రజా సంఘాలను నిర్మించే కార్యక్రమంలో భాగంగా మంచినీటి బావుల వద్ద ఎస్సీలు నీటిని తీసుకోకూడదనే నిబంధనలు ఉండేవని తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చామని చెప్పారు. మంచినీటి బావులను దళితులే తవ్వుతున్నప్పుడు అదే నీటిని వారు ఎందుకు ఉపయోగించకూడదనే విషయంపై ప్రజల్లో చైతన్యం కల్పించామని తెలిపారు. ఆ విధంగా ఎస్సీ, ఎస్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఒకే బావి నీటిని వినియోగించేలా కుల వివక్షకు వ్యతిరేకంగా అప్పట్లోనే పోరాటం చేశామని మల్ల రాజిరెడ్డి పేర్కొన్నారు.

## నాటిన గంటలోనే మట్నక్కలు మాయం

- చెరువు కట్ట సుందరీకరణకు ఆటంకం...
- వన మహోత్సవంలో నాటిన మట్నక్కల తొలగింపుపై
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సర్పంచుల ఫిర్యాదు..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 25/ అక్షరం న్యూస్:-

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను తొలగించిన ఘటన హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలంలోని మంగళవారం సాయినగర్ గ్రామపంచాయతీ పరిధిలో వివాదానికి దారితీసింది. చెరువు కట్టను పచ్చదనంతో తీర్చిదిద్ది సుందరీకరించే ఉద్దేశంతో నాటిన మొక్కలను కార్యక్రమం ముగిసిన కొద్దిసేపటికే తొలగించారని ఆరోపణలు రావడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది.సాయినగర్ పరిధిలోని పెద్దమ్మగుడి వద్ద మంగళవారం ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో వన మహోత్సవం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కలిసి చెరువు కట్టపై మొక్కలు నాటారు. అయితే కార్యక్రమం ముగిసిన అనంతరం కొత్తపల్లి గ్రామానికి చెందిన పులి వెంకట్రాజం, కొట్టే శంకర్‌రెడ్డి మొక్కలను తొలగించినట్లు ఆరోపణలు వచ్చాయి.

### ప్రశ్నించిన వారితో వాగ్వాదం..

మొక్కలు తొలగించిన విషయమై ఇరు గ్రామాలకు చెందిన పెద్దలు ప్రశ్నించగా వాగ్వాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయంపై కొత్తపల్లి సర్పంచ్ శిక ప్రదీప్, సాయినగర్ సర్పంచ్ మ్యాకల వెంకన్న అధికారులను ఆశ్రయించారు. మొక్కలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వీరేశం, తహసీల్దార్ రాజేష్, ఎస్ఐ రాజులకు ఫిర్యాదు చేశారు.



### సుందరీకరణకు అడ్డంకులెందుకు?

పెద్దమ్మగుడి అభివృద్ధికి రెండు గ్రామాల ప్రజలు సహకరిస్తున్నారని చెరువు కట్టను సుందరీకరించి ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపడుతున్న సమయంలో మొక్కలు తొలగించడం ప్రభుత్వ భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం ఏందని సర్పంచులు ప్రశ్నించారు. మొక్కలు నాటడంపై అభ్యంతరాలుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి తప్ప ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను తొలగించడం సరికాదన్నారు.వన మహోత్సవంలో మొక్కలు నాటడంతోపాటు వాటి సంరక్షణకు కూడా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చెరువు కట్ట స్థలానికి సంబంధించి ఏవైనా వివాదాలుంటే వాటిని పరిష్కరించి. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను సంబంధిత గ్రామపంచాయతీలకు అప్పగించాలని స్థానికులు కోరుతున్నారు.కార్యక్రమంలో ఇరు గ్రామాల ఉపసర్పంచులు బోడ రవి, రవీందర్, శిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తరచూ తలనొప్పి రావడానికి కారణాలు ఏంటి?

తలనొప్పి సాధారణ సమస్యే. చాలా మంది దీనిని వదిలించుకోవడానికి వివిధ పరిష్కార పద్ధతులను ప్రయత్నిస్తారు. అయితే పదే పదే తలనొప్పి వస్తుంటే మాత్రం.. దానికి కొన్ని కారణాలు ఉండొచ్చు. ఇవి ఎక్కువగా మన జీవనశైలి, ఆహార అలవాట్లు, నిద్ర విధానానికి సంబంధించినవే అని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### తలనొప్పికి ప్రధాన కారణాలు..

డీహైడ్రేషన్: రోజంతా తగినంత నీరు తాగకపోతే తలనొప్పి రావచ్చు. స్పష్టమైన కారణం లేకుండా నొప్పి వస్తుంటే ముందుగా నీటి పరిమాణం పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు.

క్రమం తప్పిన ఆహార అలవాట్లు: సమయానికి భోజనం చేయకపోవడం లేదా భోజనం మానేయడం వల్ల తలనొప్పి రావచ్చు. కొందరికి ఎక్కువగా తీపి పదార్థాలు లేదా కార్బోహైడ్రేట్లు తీసుకున్న తర్వాత కూడా తలనొప్పి వస్తుంది. అలా ఉంటే ఆ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

నిద్ర లోపం: సరైన నిద్ర లేకపోవడం కూడా తలనొప్పికి ముఖ్య కారణం. ఆలస్యంగా నిద్రపోవడం, నిద్రకు ముందు భారమైన ఆహారం తినడం, సరైన భంగిమలో పడుకోకపోవడం వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరిగి తలనొప్పి వస్తుంది.

ఆరోగ్య సంబంధిత సమస్యలు: వాయు కాలుష్యం వల్ల వచ్చే జలుబు, అలెర్జీలు, శ్వాస సమస్యలు కూడా తలనొప్పికి కారణం కావొచ్చు. అలాగే అధిక ఒత్తిడి, ఆందోళన వల్ల వచ్చే హార్మోన్ మార్పులు కూడా తలనొప్పిని పెంచుతాయి.

### తలనొప్పి ఇలా తగ్గించుకోండి..

తలనొప్పి వచ్చినప్పుడు ఎక్కువగా నీరు తాగాలి. నుదురు, తల, చెవుల వెనుక భాగాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. లోతైన శ్వాస వ్యాయామాలు చేయడం మంచిది. కూర్చునేటప్పుడు వీపు నిటారుగా ఉంచాలి, పాదాలు నేలపై సరిగా పెట్టాలి.

## హుజూరాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం

- పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి.
- విద్యార్థినిలు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి.
- కరీంనగర్ ఎం జె పి రీజినల్ కో ఆర్డినేటర్ అంజలి దేవి



హుజూరాబాద్: హుజూరాబాద్ ఎం.జె.పి బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఆర్.సి.ఓ అంజలి దేవి హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అంజలి దేవి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని, చెట్ల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థినులకు వివరించారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

## నీటి కాలువలో పడి వృద్ధుడు మృతి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 25: ప్రమాదవశాత్తు ఓ వృద్ధుడు నీటి కాలువలోపడి మృతి చెందిన సంఘటన మండలంలోని నిడిగొండలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నక్క వెంకటయ్య (70) గత ఆరు సంవత్సరాల క్రితం మృతుడి భార్య అనారోగ్యంతో మృతి చెందింది. అప్పటి నుండి గ్రామంలోనే ఒంటరికి జీవనం సాగిస్తున్నారు. ప్రమాదవశాత్తు గ్రామంలోని పెద్ద చెరువు నీటి కాలువలో పడి మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు పిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికిచేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో ఒక మొక్కను నాటుకోవాలి

- తల్లి జన్మనిస్తే చెట్టు పునర్జన్మనిస్తుందని
- జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ , కమిషనర్ జి .మల్లికార్జున స్వామి
- వన మహోత్సవంలో భాగంగా దుబ్బ మల్లన్న దేవాలయ ఆవరణంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ , కమిషనర్



కరీంనగర్/ జమ్మికుంట/ ఆగస్టు 25/ అక్షరం న్యూస్:: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి (దుబ్బ మల్లన్న) దేవాలయం ఆవరణంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ , కమిషనర్ జి మల్లికార్జున స్వామి మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో తప్పనిసరిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. "తల్లి జన్మనిస్తే చెట్టు పునర్జన్మనిస్తుంది" అనే సందేశాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత కాలుష్య వాతావరణంలో ప్రతి ఇంటి చుట్టూ ఎక్కువ మొక్కలు ఉంటే స్వచ్ఛమైన గాలి లభించి ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పండ్ల మొక్కలు, పూల మొక్కలు మరియు ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు మన కుటుంబానికే కాకుండా చుట్టుపక్కల ప్రజలకు కూడా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, గౌరవ కౌన్సిలర్లు, దేవాలయ చైర్మన్ ముద్దమల్ల రవి, కమిటీ సభ్యులు, సైదాబాద్ సర్పంచ్ రాజారాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, ఆర్‌పీలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాటిన మొక్కలను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలి

- సర్పంచ్ ఉషారాణి సంతోష్

మద్నూర్, ఆగస్టు 25 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):
పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించి వృక్షాలుగా పెంచాలని మద్నూర్ గ్రామ సర్పంచ్ ఉషారాణి సంతోష్ మేస్త్రి పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడినప్పుడే వన మహోత్సవం కార్యక్రమానికి సార్థకత చేకూరుతుందని ఆమె అన్నారు.

మంగళవారం మద్నూర్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉషారాణి సంతోష్ మేస్త్రి, పంచాయతీ సెక్రెటరీ సందీప్‌తో కలిసి ఆసుపత్రి ప్రాంగణంలోని ఖాళీ స్థలంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం పచ్చదనంతో కళకళలాడేలా, ఆహ్లాదకరమైన ఉద్యానవనంలా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.

### ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలి

సర్పంచ్ ఉషారాణి మాట్లాడుతూ వన మహోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే చెట్లు, ఇతర ఉపయోగకరమైన మొక్కలను నాటాలని సూచించారు. మొక్కలు నాటిన తర్వాత వాటికి ప్రతిరోజూ నీరు పోయడంతో పాటు పశువుల నుంచి రక్షణ కల్పిస్తూ సంరక్షించాలని కోరారు. ఒక మొక్కను నాటి వదిలేయకుండా అది పెద్ద వృక్షంగా ఎదిగే వరకు బాధ్యతగా కాపాడాలని పిలుపునిచ్చారు.




### పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారం

వన మహోత్సవం భారతదేశంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం కోసం నిర్వహించే ముఖ్యమైన చెట్ల పెంపక కార్యక్రమమని ఆమె తెలిపారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు, స్వచ్ఛమైన గాలిని అందించేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు. చెట్ల పెంపకం వల్ల నేల కోతను అరికట్టడంతో పాటు భూసార పరిరక్షణకు, జీవవైవిధ్యాన్ని కాపాడటానికి కూడా ఎంతో ప్రయోజనం ఉంటుందని వివరించారు. వృక్ష సంపద పెరిగితే ప్రకృతి సమతుల్యత మెరుగుపడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు.

### మొక్క నాటడం కంటే సంరక్షణే ముఖ్యం

"మొక్క నాటడం ఒక్కటే కాదు.. నాటిన మొక్కను సంరక్షించి వృక్షంగా మార్చడమే వన మహోత్సవం యొక్క నిజమైన ఉద్దేశం" అని సర్పంచ్ ఉషారాణి అన్నారు. నేడు నాటే మొక్కలు రేపటి తరాలకు నీడను, స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి మద్నూర్‌ను పచ్చదనంతో నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు (ఏఓ), ఏపీఎం పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు రేకులవార్ విట్టల్, పాకల్‌వార్ హన్మాండ్లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యాంశం:

"మొక్కలు నాటి వదిలేయొద్దు.. వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలి -- సర్పంచ్ ఉషారాణి"

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వన మహోత్సవం

- **పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ప్రిన్సిపాల్ అనిత**

అశ్వారావుపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ. అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.

### పర్యావరణాన్ని కాపాడాలి

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పర్యావరణ సమస్య ఒకటని అన్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల మానవాళి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.

### మొక్కలను సంరక్షించాలి

జనాభా పెరుగుదలతో అడవుల నరికివేత పెరగడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, అది పెద్ద వృక్షంగా ఎదిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. 'వృక్షో రక్షిత రక్షితః' అన్న నానుడిని గుర్తుచేస్తూ మొక్కలను మనం కాపాడితే అవే మనలను కాపాడతాయని తెలిపారు.



### భావితరాల కోసం బాధ్యత తీసుకోవాలి

భవిష్యత్ తరాలను పర్యావరణ సమస్యల నుంచి కాపాడేందుకు ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ప్రిన్సిపాల్ అనిత పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా కళాశాల ఆవరణలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

### పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. నరసింహారావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆర్. అరవింద్ బాబు, స్టూడెంట్ కౌన్సిలర్ ఎస్.కె. షాహెదా, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉట్లపల్లిలో ఘనంగా వన మహోత్సవం

**ప్రతి మొక్కను భావితరాల జీవనదాతగా భావించి సంరక్షించాలి: ఎమ్మెల్యే జారే**



అశ్వారావుపేట, ఆగస్టు 25: అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై మొక్కలు నాటారు.

### మొక్కల సంరక్షణపై అవగాహన

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే జారే పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను భావితరాలకు ప్రాణవాయువును అందించే జీవనదాతగా భావించి, పొత్తిళ్లలో పెట్టుకుని కాపాడుకున్నంత అపురూపంగా సంరక్షించాలన్నారు.


### పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కార్యక్రమంలో సర్పంచ్ ఎస్. లక్ష్మీకుమారి రామకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపీవో రామ్‌రెడ్డి, జూపల్లి ప్రమోద్, కౌన్సిలర్ హరిబాబు, దివాకర్, కోలా లక్ష్మీనారాయణ, కాసాని పద్మశేఖర్, అటవీ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత..

- అన్నదాతకు వ్యవసాయ మార్కెట్ లో అన్ని రకాల సదుపాయాలు.
- రూ.1.39 కోట్లతో వ్యవసాయ మార్కెట్‌లో అభివృద్ధి పనులు.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు.



పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / ఆగష్టు 26 / అక్షరం న్యూస్-:
రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అన్నదాతలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో రూ.1.39 కోట్ల నిధులతో చేపట్టనున్న డ్రెయిన్ ప్లాట్‌ఫాం, మరుగుదొడ్ల బ్లాక్ నిర్మాణ పనులకు మార్కెట్ చైర్మన్, స్థానిక నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో రూ.1.39 కోట్లతో డ్రెయిన్ ప్లాట్‌ఫాం, నూతన మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు అనేక విధాలుగా నష్టపోయారని విమర్శించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గింజ కటింగ్ లేకుండా రైతుల నుంచి సజావుగా కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించామని అన్నారు. గత పాలకులు కాళేశ్వరం ద్వారానే సాగునీరు అందుతుందని ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, పట్టణ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

- సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ ఆగస్టు 25/ అక్షరం న్యూస్ –

ములకలపల్లి మండలంలో మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి స్వయంగా మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ఉన్న పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ముందుగా ఏకలవ్య పాఠశాల, గుట్టగూడెం పాఠశాల,సాయిరాంపురం పాఠశాల, యర్రప్ప గుంపు పాఠశాల, మొగరాలగుప్ప పాఠశాల మరియు పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.అనంతరం వనమహోత్సవ సందర్భంగా కిసారి రామజోగి, శ్రీను రైతు పొలంలో పామాయిల్ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని,ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.పాఠశాల విద్యార్థులు చిన్నతనం నుండే మొక్కల ప్రాముఖ్యతను తెలుసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కంపోస్ట్ షెడ్ లో తయారవుతున్న సేంద్రీయ ఎరువుతోనే ఈ మొక్కలను పెంచి పోషించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్ కుమార్ ఏకలవ్య ప్రిన్సిపల్ విజయ్ కుమార్,అడవి శాఖ అధికారిని డిఆర్ఓ నాగమణి, ప్రధానోపాధ్యాయులు జి బద్రు నాయక్, అజ్మీర లలిత, ఉపాధ్యాయులు బి లక్ష్మణ్,ఏ శ్రీను,కె రాంబాబు, జి కృష్ణ,వాడే రామచంద్ర, బాబూలాల్, జి శ్రీను మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దుర్గ,లాలు, అంగన్వాడి టీచర్ జయ,రమాదేవి మరియు వి బి జి రామ్ జి సిబ్బంది కీసరి గోపాల్ రావు, రామజోగి, వెంకటేష్ రైతులు రామజోగి శ్రీను వెంకటేష్ బాబురావు మరియు విద్యార్థులు, గ్రీన్ అంబాసిడర్లు,పారిశుధ్య సిబ్బంది గ్రామ పెద్దలు కీసరి గోపయ్య, మడకం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రహ్-వీర్ పథకం.. ప్రమాద బాధితులను కాపాడితే నగదు బహుమతి

- జిల్లా రవాణాశాఖ అధికారి
- బి. శంకర్ నాయక్.



మహబూబాబాద్ జిల్లా / మహబూబాబాద్ టౌన్ /ఆగస్టు 25 / అక్షరం న్యూస్ –:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రహ్–వీర్ గుడ్ సమారిటన్ పథకం గురించి జిల్లా ప్రజలు తె లు సు కో వా ల ని మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారిబి. శంకర్ నాయక్ విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమని,ఈ సమయంలో గాయాలపాలైన వారిని వెంటనే ఆస్పత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వ్యక్తిని రహ్–వీర్‌గా గుర్తిస్తారని తెలిపారు. అర్హత పొందిన రహ్–వీర్‌కు ఇరువైఐదు వేల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం అందజేస్తారని పేర్కొన్నారు. పౌరులు ఏం చేయాలి? రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు అక్కడ ఉన్నా, ప్రమాదాన్ని చూసినా పౌరులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించాలని శంకర్ నాయక్ సూచించారు. బాధితుడిని ఆస్పత్రిలో చేర్పించిన అనంతరం తమ వివరాలను ఆస్పత్రిలో ఇవ్వాలని తెలిపారు. అక్కడి నుంచి సంబంధిత ఏరియా పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి,సహాయం చేసిన వ్యక్తి వివరాలతో పాటు ఏ ఆస్పత్రిలో బాధితుడిని చేర్పించారనే సమాచారాన్ని తెలియజేస్తారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేసే జిల్లా స్థాయి కమిటీ ద్వారా వివరాలను పరిశీలించి,అర్హత ఉన్న రహ్–వీర్‌కు ఇరుఐదు వేల నగదు బహుమతి,ప్రశంసా పత్రం అందజేస్తారని తెలిపారు. రహ్–వీర్ పథకం ముఖ్య ఉద్దేశం ఏమిటి? మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 134ఎ ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి వారి ప్రాణాలు కాపాడిన వ్యక్తిని రహ్–వీర్ గా పరిగణిస్తారని తెలిపారు. రహ్–వీర్ పథకం ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టాన్ని తగ్గించడం,ప్రమాద సమయంలో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు సామాన్య ప్రజలను ప్రోత్సహించడం అని శంకర్ నాయక్ వివరించారు.అలాగే బాధితులకు సహాయం చేసే పౌరులకు ఎలాంటి పోలీస్ లేదా చట్టపరమైన ఇబ్బందులు లేకుండా రక్షణ కల్పించడం కూడా ఈ పథకంలోని ముఖ్య ఉద్దేశాల్లో ఒకటని తెలిపారు. సంవత్సరానికి ఐదు సార్లు అవకాశం సంవత్సరానికి ఒక వ్యక్తికి 5 సార్లు మాత్రమే రహ్–వీర్ నగదు బహుమతి, ప్రశంసా పత్రం ఇస్తారు అని శంకర్ నాయక్ తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు.ఒక వ్యక్తి సమయానికి స్పందించి గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా, ఒక కుటుంబాన్ని విషాదం నుంచి రక్షించినవారవుతారని ఆయన అన్నారు. రహ్–వీర్ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డీటీఓ శంకర్ నాయక్ పేర్కొన్నారు.

# జగన్నాధపురంలో ఘనంగా వన మహోత్సవం..







- పచ్చదనం పెంపు ప్రతి ఒక్కరి బాధ్యత - సర్పంచ్ కుంజా వినోద్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / ములకలపల్లి /ఆగస్టు 25 / అక్షరం న్యూస్ –:

వాతావరణ సమతుల్యతలో మార్పు రావాలని భావితరాలకు పచ్చని ప్రపంచాన్ని అందించడమే లక్ష్యంగా ములకలపల్లి మండలం జగన్నాధపురం పంచాయతీలో వన మహోత్సవం పండగలా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జగన్నాధపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో దమ్మపేట రేంజ్ తోగ్గూడెం రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి వద్ద ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు గ్రామంలోని ఖాళీ ప్రదేశాలలో విధిగా మొక్కలు నాటాలని కోరారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యం అనూహ్య వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి పెద్ద ఎత్తున వృక్షోపకరణాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పచ్చదనం – పరిశుభ్రత కార్యక్రమాలకు ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలగం మాధవి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జోగా భదయ్య, బీట్ ఆఫీసర్లు రమేష్, నరేష్, స్కూల్ హెచ్ఎం తానం వసంత, ఏఈఓ రమేష్, సెక్రటరీ సునీష్, బీఎల్ఏ కోఆర్డినేటర్ సురభి రాజేష్, ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు చేకుర్తి రామాచారి, మిడియం నారాయణ, సున్నం నాగేష్, అటవీ శాఖ అధికారులు, వార్డు సభ్యులు సున్నం మంగమ్మ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కెమికల్ ఫ్యాక్టరీ పొగతో ప్రభుత్వ ఆసుపత్రికి ఇబ్బందులు

- పొగ, దుర్వాసనతో రోగులు, సిబ్బంది అవస్థలు..
- అధికారుల చర్యలకు ఎదురుచూపు

భద్రాద్రి కొత్తగూడెం /అశ్వారావుపేట/ఆగస్టు 25/అక్షరం న్యూస్ :అశ్వారావుపేట పట్టణంలోని కెమికల్ ఫ్యాక్టరీ నుంచి నిత్యం వెలువడుతున్న పొగ, దుర్వాసనతో ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, వైద్య సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగులకు స్వచ్ఛమైన, ప్రశాంతమైన వాతావరణం అందాల్సిన ఆసుపత్రి పరిసరాల్లోనే పొగ, దుర్వాసన సమస్యగా మారడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

### ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు

ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుంచి రోగులు చికిత్స కోసం వస్తుంటారు. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసన ఆసుపత్రి పరిసరాల్లో వ్యాపిస్తుండటంతో రోగులు, వారి సహాయకులు అసౌకర్యానికి గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్నవారు ఇలాంటి వాతావరణంలో ఇబ్బంది పడుతున్నారని పేర్కొంటున్నారు.

### పొగ, దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి

ఫ్యాక్టరీ నుంచి వెలువడే పొగతో పాటు వస్తున్న దుర్వాసన గాలిలో కలిసి ఆసుపత్రి వైపు వ్యాపిస్తోందని స్థానికులు అంటున్నారు. ముఖ్యంగా గాలి వీచే సమయంలో వాసన మరింతగా వస్తోందని, ఆసుపత్రి పరిసరాల్లో కొంతసేపు ఉండటం కూడా ఇబ్బందిగా వ ా ం ు తో ం ద ి ని చెబుతున్నారు.




### ఆసుపత్రి సమీపంలోనే ఫ్యాక్టరీపై ఆందోళన

ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగానే ఫ్యాక్టరీ కా ర్య క లా పా లు కొనసాగుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి పరిసరాల్లో కాలుష్య సమస్యలు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

### కాలుష్య నియంత్రణ శాఖ తనిఖీ చేయాలి

ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న పొగ, దుర్వాసనపై సంబంధిత కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఫ్యాక్టరీ యాజమాన్యం చర్యలు చేపట్టాలి

ఆసుపత్రి సమీపంలో ఉండే రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడకుండా ఫ్యాక్టరీ యాజమాన్యం పొగ, దుర్వాసన సమస్యను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### అధికారులు స్పందించాలి

ప్రభుత్వ ఆసుపత్రి వంటి ప్రజారోగ్య కేంద్రం సమీపంలో కాలుష్య సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిస్థితిని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. రోగులు, వైద్య సిబ్బందికి ఇబ్బంది కలగకుండా ఆసుపత్రి పరిసరాల్లో స్వచ్ఛమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మూడు పార్టీలకు తగిన గుణపాఠం చెప్తాను

- సింగిల్ గా పోటీ చేసి పెద్దపల్లిలో జెండా ఎగరవేస్తా.
- ఘనంగా కోలిపాక శ్రీనివాస్ జన్మదిన వేడుకలు.
- ఆర్యవైశ్య భవన్‌లో యువత ఆధ్వర్యంలో సంబరాలు.
- అభిమానులు 200 పైగా రక్తదానం.
- రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత.

పెద్దపల్లి జిల్లా / పెద్దపల్లి టౌన్ / ఆగస్టు 25 / అక్షరం న్యూస్ –:

పెద్దపల్లి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోలిపాక శ్రీనివాస్ 38వ జన్మదిన వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో యువత, అభిమానుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంతో పాటు ప్రత్యేకంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో యువత, అభిమానులు పాల్గొని కొలిపాక శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువత నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 200 పైగా మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా సేవాభావాన్ని చాటారని పలువురు అభినందించారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన యువతను కోలిపాక శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించి, షీల్డులు, బహుమతులు అందజేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంతటి ఘనమైన కా ర్య క్ర మా న్ని నిర్వహించడంతో పాటు రక్తదానం చేసిన యువతకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




ఈ సందర్భంగా కోలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన 38వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన జిల్లా ప్రజలకు, యువతకు, అభిమానులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. తనపై చూపిస్తున్న అభిమానానికి రాబోయే రోజుల్లో ప్రజాసేవ ద్వారా రుణం తీర్చుకుంటానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ తనవంతు కృషి చేస్తానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తాననే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. గతంలో వివిధ రాజకీయ పదవులు నిర్వహిస్తూ, పలు పార్టీలలో పనిచేసిన అనుభవంతో ప్రజలకు తనవంతు సేవలు అందించానని పేర్కొన్నారు. మూడు పార్టీలు కలిసి బీసీ బిడ్డను అణిచివేయడానికి చూశారని వారికి తగిన గుణపాఠం వచ్చే అసెంబ్లీ ఎలక్షన్లో సింగిల్ గా పోటీ చేసి పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదంతో గెలవబోతున్నానని బీమా వ్యక్తం చేశారు బీసీ నాయకుడిగా ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని గుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. పేదింటి ఆడపిల్లల వివాహాలకు పెద్దన్నగా అండగా నిలిచి తనవంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తన జన్మదిన వేడుకల్లో పాల్గొని రక్తదానం చేసి తనపై అభిమానాన్ని చాటిన ప్రతి ఒక్కరికీ కోలిపాక శ్రీనివాస్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలు తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువత, అభిమానులు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609